నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | ఫిబ్రవరి 06, 2024 | www.navatelangana.com

మహబూబ్‌నగర్ పార్లమెంటు సీటును బీసీలకు కేటాయించాలి

నవతెలంగాణ- హన్వాడ

మహబూబ్నగర్ పార్లమెంటు సీటును బీసీలకు కేటాయించాలని అఖిలభారత రజక రిజర్వేషన్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 13 సార్లు ఎన్నికలు జరిగాయన్నారు. పార్లమెంట్లో అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. 55 శాతానికి పైగా బీసీలు ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన చేయడం మేము స్వాగతిస్తున్నామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఆలోచించి బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, హన్వాడ రజక సంఘం అధ్యక్షులు మల్లేష్ ,రజక సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి, ఉమ్మడి మహబూబ్‌నగర్ రజక యువజన క్రాంతి సంఘం అధ్యక్షులు నాగన్న ,ఎమ్మార్పీఎస్ నాయకులు యాదయ్య పాల్గొన్నారు

ఉపాధి హామీ పనులపై తనిఖీ

నవతెలంగాణ-గండీడ్

ఉమ్మడి గండీడ్ మండలం ఉపాధి హామీ పనులపై గండీడ్ ఎంపీడీవో కార్యా లయం ఆవంణలో సోమవారం సామాజిక తనిఖీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీఆర్డీఓ అదనపు పీడీ జకీయ సుల్తానా హాజరై 2022-2023 సంవత్సరానికి జరిగిన పనుల వివరిం చారు. ఫీల్డ్ అసిస్టెంట్,టెక్నికల్ అసిస్టెంట్లను, పంచా యతీ కార్యదర్శులను అడిగి తెలుసు కున్నారు. పనులలో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యల తోపాటు రికవరీ చేస్తామని తెలిపారు. కార్యక్ర మంలో



డీఆర్డీఓ అడిషనల్ పీడీ జకీయ సుల్తానా, విజిలెన్స్ అధికారి ప్రేమలత, అంబుడ్స్ పర్సన్ సంతోష్, జడ్పీటీసీ సభ్యుడు మా చారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో శంకర్ నాయక్, ఏపీవో హరిశ్చ ంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ -2024 డైరీ ఆవిష్కరణ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రూపొందించిన 2024 డైరీ ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవీపీఎస్ డైరీలో చాలా ముఖ్యమైన విషయాలు ఉన్నాయన్నారు.మహనీయుల జీవిత ఘట్టాలు, రాజ్యాంగం కల్పించిన చట్టాలు, ఎస్సీ ఎస్టీ చట్టాలు, పున్నయ్య కమిషన్ సిఫార్సులు, అనేక జీవోలు ప్రచురించి సామాజిక ఉద్యమకారుల చేతుల్లో ఇది ఒక కరదీపిక లాక ఉంటుందని వారు తెలిపారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం రాజు ఆది విష్ణు, టౌన్ నాయకులు వేణు శ్రీను తదితరులు పాల్గొన్నారు

కరాటే పోటీల్లో 'ఎదిర 'విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జడ్చర్ల పట్టణంలో ఓకేనావా స్పోర్ట్స్ కరాటే డు అకాడమీ వారి ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మున్సిపాలిటీ పరిధిలోని ఎదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ సత్యనారాయణ తెలిపారు.ఈ పోటీల్లో మధుప్రియ , జనప్రియ, పల్లవి బంగారు పతకాలు, వర్ష ,వైష్ణవి, శ్రీ భరత్, ఇందు రజత పతకాలు, వైష్ణవి, అంకిత్ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం పాఠశాలలో హెడ్మాస్టర్ హేమ చంద్రుడు , కరాటే మాస్టర్ సత్యనారాయణ అభినందించి సన్మానం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయిబాబు, మహేంద్ర చారి, శ్రీనివాస్, ఉమారాణి ,జాకీర్ హుస్సేన్, భువనగిరి,పీఈటీ మేరి పుష్ప, కిరణ్, విద్యార్థుల తల్లి తండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మల్లేష్ యాదవ్ కుటుంబానికి పరామర్శ



నవ తెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని ఈరన్నపల్లి గ్రామానికి చెందిన జేజేల నరేందర్ (40) అనారోగ్యంతో ఇటీవల హైదరాబాద్ ఆస్పత్రిలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మహబూబ్‌నగర్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఉడిత్యాల సర్పంచ్ మల్లేష్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వ పరంగా వచ్చే పలు పథకాలను కుటుంబానికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. సాయికృష్ణ .నేరెళ్లపల్లి ఎంపీటీసీ లింగు నాయక్, ఈరన్న పల్లి సర్పంచ్ నర్సింలు. ఉడిత్యాల సర్పంచ్ మల్లేష్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు.

తప్పులు చేస్తే కఠిన చర్యలు

- డీఆర్‌డీఏ పీడీ యాదయ్య



నవతెలంగాణ- హన్వాడ

తప్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్డిఏ పీడీయాదయ్య హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో 13వ సామాజిక తనిఖీ మండల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు సామాజిక తనిఖీ బృందం జనవరి 25 నుండి నేటి వరకు గ్రామాల్లో 2022 23 సంవత్సరానికి చేసిన పనులకు సామాజిక తనిఖీ చేశారు. గ్రామాల వారిగా నివేదికలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. 6 కోట్ల 98 లక్షల పనులకు గాను సామాజిక తనిఖీ బృందం పరిశీలించగా 15,500 పెనాల్టీ విధించినట్లు తెలిపారు. 20వేల 400 రూపాయలు రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిడి శ్రీపాద ఎంపీడీవో ధనుంజయ గౌడ్ సోషల్ ఆడిట్ అధికారి శృతి ఎస్ ఆర్ పి కొండల్ ఈసీ వెంకటప్రసాద్ ఏపీవో హైమావతమ్మ ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.


గ్రంథాలయం తనిఖీ

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రం లో గల శాఖ గ్రంథాల యాన్ని మహ బూబ్‌నగర్ జిల్లా గ్రంథా లయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, హైదరాబాద్ మలక్పేట గ్రంథాలయ శాఖ నిర్వాహ కులు కె జానకి రాములు సోమవారం తనిఖీ చేశారు. రోజు వారి పాఠకుల హాజరు పట్టిక, పాఠ్య పుస్తకాలు, దినపత్రికలు వార పత్రికలను పరిశీలించారు. రోజువారి పాఠకుల సంఖ్య తక్కువ తగ్గుతుందని ఇంకో ఎక్కువగా పాఠకులు వచ్చే విధంగా కృషి చేయాలని సిబ్బందిని కోరారు. పాఠకులు ఎక్కువగా గ్రంథాలయానికి రాకపోతే మూసివేయాల్సి వస్తుందన్నారు.బాలనగర్ గ్రంథాలయ శాఖ నిర్వహకులు కే లలితమ్మ.లాలయ్య ఉన్నారు

బీఆర్ఎస్‌ను వీడనున్న మాజీ ఎమ్మెల్యే ?

- మల్కాజిగిరి పార్లమెంటుపై సీటు గురి
- మరో ఐదేళ్లు ప్రతిపక్షంలో ఉండలేకనే
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లోనూ... ఆందోళన ?



మరో 15 రోజుల్లో పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ నుండటంతో పాలమూరు ఉమ్మడి జిల్లాలో రాజకీయాలు శరవేగంగా మారు తున్నాయి. గెలుపే లక్ష్యంగా పార్టీలన్నీ ఎత్తులు వేస్తున్నాయి. రెండు పార్లమెంటు సీట్లను కైవసం చేసుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ముందుకు కదులుతున్నాయి.ఇదే తరుణంలో ప్రధాన పార్టీనాయకుడు ఒకరు పార్టీ మారుతారనే ప్రచారం ఊపందుకొన్నది. ఇప్పటికే కాంగ్రెస్ అదిష్టానం దగ్గర చర్చలు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతనిధి

తెలంగాణలోనే మంచి పేరున్న నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు.తెలంగాణ రాష్ట్రంలోనే బీఆర్ఎస్ గెలిచే సీట్లలో నాగర్‌కర్నూల్‌పై నమ్మకం ఉన్నది. అహంకారంతో పాటు ఒంటెద్దు పోకడ వల్ల మర్రి జనార్ధన్‌రెడ్డికి ఓటమి తప్పలేదు. ఇప్పుడు మర్రి జనార్ధన్‌రెడ్డి మల్కాజిగిరి నుండి ఎంపి పోటీ చేస్తారని ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానంతో మంతనాలు జరిగాయని ఓ ప్రముఖ కాంగ్రెస్ నాయకులు చెప్పడం విశేషం.

కార్యకర్తల్లో గందర గోలం

జిల్లాలో జరుగుతున్న ప్రచారంతో క్యాడర్‌లో గందర గోలం నెలకొంది. ముఖ్యంగా మొన్నటి వరకు మర్రి జనార్ధన్‌రెడ్డిపై ఉన్న కోపంతో చాలా మంది కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎన్నికలు మరో 15 రోజులు ఉండగా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన వారున్నారు. ఇప్పుడు ఎవరిమీద అయితే కోపంతో పార్టీలో చేరారో వారే కాంగ్రెస్‌లో చేరడంతో జీర్ణించుకోలేని పరిస్థితులు ఉన్నాయి. బీఆర్ఎస్‌లోనూ..అదే పరిస్థితి నెలకొన్నది. మర్రి జనార్ధన్‌రెడ్డి గెలుపుకోసం కోసం అహర్నిషలు పనిచేసిన క్యాడర్‌ను వదలి ఆయన కాంగ్రెస్ చేరితే తమ పరిస్థితి ఏంటని తలలు పట్టుకుంటున్నారు. ఏది ఏమైనా మరో వారం రోజుల్లో స్పష్టమైన నిర్ణయం వెలువడే వరకు ఉత్కంట తప్పదు.

16న దేశవ్యాప్తంగా గ్రామీణ భారత్ బంద్

- కార్మిక సమ్మె పోస్టర్లు ఆవిష్కరణలు
- సీఐటీయూ నాయకులు
- జీవో నెంబర్ 60 ప్రకారం ప్రత్యేక గ్రాండ్ ను కేటాయించాలి

నవతెలంగాణ- హన్వాడ

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 16న నిర్వహించే బంధుపై పారిశుధ్య కార్మికులు ఎంపీడీవో ధనంజయ గౌడు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా నాయకులు వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు రాష్ట్రంలో 12729 గ్రామ పంచాయతీలు ఉన్నా యన్నారు. వాటిలో 60 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులు కారోబార్ బిల్ కలెక్టర్లు స్వీపర్ ఎలక్ట్రీషన్ వాటర్ మెన్ డ్రైవర్ పరిశుద్ధ కార్మి కులు ఉన్నారన్నారు. గత ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారం కోసం విన్నవించిన సమ్మె చేసిన ఎలాంటి స్పందన లేదన్నారు. గ్రామ



హన్వాడలో..

పంచాయతీ కార్మికులను క్రమబద్దీకరించాలని పీఆర్సి నిర్ణయి ంచిన ప్రకారం మినిమం బేసిక్ జీతాలు ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వీరందరికి ప్రత్యేక గ్రాండ్ ను కేటాయించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాల కృష్ణయ్య, పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

రాజాపూర్ : మండల కేంద్రంలో దేశవ్యాప్త కార్మిక సమ్మె పోస్టర్లను సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్‌తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షు లు భీమ్లా నాయక్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘంజిల్లా అధ్యక్షులు భీమ్లా నాయక్, నరసింహ నాయక్, లింగం దితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజపూర్ మండల కేంద్రంలో పారి శ్రామిక వాడలో నివసిస్తున్న కార్మికుల సమస్యలపై సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ అడిగి తెలుసుకున్నారు. కావున ఈనెల ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని గుర్తు చేశారు.

జడ్చర్ల: బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,వ్యవసాయ కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ అన్నారు. జడ్చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో విజయ భాస్కర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భరంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక. మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధారం పడిపోయి పేదల సంఖ్య పెరిగిపోతున్నన్నారు. ఫిబ్రవరి 16 (2024) న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు.గ్రామీణ ప్రాంతాలలో రైతులు, ఉపాధి కూలీలు, వ్యవసాయ కూలీలు గ్రామీణ బంధు నిర్వహించాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ ,మండల కార్యదర్శి ఈర్లపల్లి యాదయ్య ,మండల నాయకురాలు సుందరమ్మ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్లలో..



రాజాపూర్‌లో..

రోడ్డుపైనే పైప్ లైన్ తవ్వకం

నవ తెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల కేంద్రం లో నీటి పైపులైను తీసుకు వెళ్లి నట్లుగా గ్యాస్ పైప్ లైన్ ను ఎవరి పర్మిషన్ లేకుండా జాతీయ రహ దారి నుండి నడి మండల కేంద్రం లో మీదుగా గౌతా పూర్. బోడజనంపేట గ్రామంలో గల టైల్స్ పరిశ్రమకు గ్యాస్ పైప్ లైన్ తీసుకు వెళుతున్నారు. తాగునీటి పైపైన్ తీసుకువెళ్లినట్లుగా వారి ఇష్టానుసారముగా గ్యాస్ పైప్ లైన్ కూడా రోడ్డు పక్కకెళ్ళి మూడు గ్రామాల మీదుగా బోడోజనంపేట సమీపంలో ఉన్న టైల్స్ పరిశ్రమకు గ్యాస్ పైప్ లైన్ తీసుకు వెళుతున్నారు. ఈ పైప్ లైన్ ఎక్కడి నుండి వస్తుంది ఎక్కడ వెళ్తుందో తెలియని పరిస్థితి ఉంది బుడజాన్నపేట గ్రామంలో ముగ్గురికి గ్యాస్ కనెక్షన్ ఇచ్చినట్లు తెలిసింది అయితే రాబోవు కాలంలో ప్రతి ఇంటికి కూడా మీటర్ తో గ్యాస్ సరఫరా చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఒకవేళ గుర్తుతెలియని వ్యక్తులు రోడ్డు ప్రక్కన తవ్వకాలు జరిగితే పైప్ లైన్ లీకేజ్ అయితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది దీనికి బాధ్యులు ఎవరవుతారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు..

సర్పంచులు లేకుండానే సర్వసభ్య సమావేశం



బాలానగర్ : వచ్చే వేసవికాలం లో తాగునీటికి ఇబ్బంది కలవకుండా ఉండాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఎంపీపీ కమల ఆదేశించారు.మండల సాధారణ సర్వసభ్య సమావేశం మండల సమావేశం మందిరంలో సోమవారం 11 గంటలకు ఎంపీపీ కమల అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు. గ్రామ కార్యదర్శులు స్పెషల్ అధికారులు గ్రామాలలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ త్రాగునీటికి ఇబ్బంది కలవకుండా చూడాలని ఎంపీపీ అన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చిన కార్యదర్శులు అధికారుల పైన చర్యలు తప్పవని ఆమె అన్నారు.సమావేశంలో సర్పంచ్లు లేకపోవడంతో ఉడిత్యాల ఎంపీటీసీ ప్రదీప్ కుమార్ .తిరుమలగిరి ఎంపీటీసీ పలువురు త్రాగునీటి విద్యుత్ సమస్య పైన అధికారులను నిలదీశారు.ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు వెంకట చారి,జెడ్పీటీసీ జర్పుల కళ్యాణి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి. ఎంపీడీవో కృష్ణారావు, స్పెషల్ ఆఫీసర్ బాబురావు, అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణలకు ప్రభుత్వ స్థలం ?

- ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న డబ్బాలు
- పట్టించుకోని అధికారులు.

నవ తెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే దగ్గర ఉండాలని మాజీ ఎంపీపీ నరసింహులు గతంలో హుకుం జారీ చేశారు. తహసీల్దార్ కార్యాలయం. మండల అభివృద్ధి కార్యాలయం. వ్యవసాయ శాఖ కార్యాలయం. మహిళా సమాఖ్య భవనం. ఈజీఎస్ భవనం .గ్రామ శాఖ గ్రంథాలయం ఒకే దగ్గర ఉండాలని గతంలో తీర్మానం చేసి కలెక్టర్కు నివేదిక అందజేశారు. సోమవారం డబ్బాల స్థలంలోనే మరికొందరు



డబ్బాలన్ ఏర్పాటు చేసుకోవడంతో ఇది ప్రభుత్వ స్థలం ప్రైవేట్ స్థలమా అని సమస్యలు నెలకొన్నది. స్థలదాత ప్రభుత్వానికి నాలుగు ఎకరాల పొలం విరాళంగా ఇచ్చారు. ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో గ్రామానికి చెందిన కొందరు ప్రభుత్వ కార్యాలయాన్ని కనిపించకుండా డబ్బాలు ఏర్పాటు చేయడంతో ఆఫీసుకు వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని స్థానికులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు డబ్బాలను తొలగించకపోతే ప్రభుత్వ కార్యాలయం చుట్టూ ప్రైవేటు వ్యాపార సంస్థ డబ్బాలు ఎక్కువగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయని వారిపైన తగు చర్యలు తీసుకోవాలని డబ్బాలను తొలగించాలని కొందరు స్థానికులు కోరారు. తాసిల్దార్ కార్యాలయంలో సర్వేర్ ఉండగా ఆ స్థలాన్ని సర్వే చేసి ప్రహరీ గోడ ఏర్పాటు చేసి డబ్బాలను తొలగించాలని పలువురు స్థానికులు కోరారు.ప్రస్తుతం ఇక్కడ ఉన్న డబ్బాలను తొలగించకపోతే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రైవేటు వ్యక్తులు చెప్పులు .బట్టలు. దుప్పట్లు. జిరాక్స్ సెంటర్లు పలు డబ్బాలు ఏర్పాటు చేసుకుంటే ఆఫీస్కు వచ్చే ప్రయాణికులకు అనేక ఇబ్బందులు కలుగుతాయని స్థానికులు అన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని సూచించారు. ఇదేవిధంగా మండల, గ్రామస్థాయిలో సైతం ఫిర్యాదుదారుల ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరిస్తే ఫిర్యాదుదారులకు ఆలస్యం లేకుండా పనులవుతాయని అన్నారు. ఎప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగం,ఉపాధి, భూ సంబంధిత సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చినట్లు వారు తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్యోతి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు

'బడ్జెట్ కేటాయింపులో సామాజిక న్యాయం పాటించాలి '



నవతెలంగాణ- జడ్చర్ల

బడ్జెట్ కేటాయింపులో సామాజిక న్యాయం పాటించాలని బీసీసేనరాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. జడ్చర్ల మండల విద్యా వనరులకేంద్రం ఆవరణలో బీసీ సేననాయకుల సమావేశం లో బీసీసేనరాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ సభ లో ప్రకటించిన ప్రకారం,రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు లో బీసీ లకు 20వేల కోట్ల తో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వంద శాతం సబ్సిడీ తో కుల వృత్తులవారికి ఆర్థిక సహాయం చేయాలని కోరారు.బీసీ కుల గణన చెపడతామని ముఖ్యమంత్రి ప్రకటించిడాన్ని స్వాగతిస్తున్నాం. త్వరతగతిన కుల గణన చేపట్టి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్ లు కల్పిస్తామన్న హామీని అమలు చేయాలన్నారు.గత ప్రభుత్వహయం లో రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తు లను పరిశీలించి బీసీ కార్పొరేషన్, బీసీ ఫెడరేషన్ ల ద్వారా రుణాలివ్వాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీసీ లకు అన్ని రాజకీయ పార్టీలు ఎనిమిది స్థానాలు కేటాయించి సామజిక న్యాయం చేయాలన్నారు. బీసీలను విస్మరిస్తే తగిన గుణ పాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమం లో బీసీసేన మండల అధ్యక్షులు బొల్లె మోని నిరంజన్,విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు,కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్,నియోజకవర్గం నాయకులు, రామస్వామి, కట్ట మురళిమండల వర్కింగ్ ప్రసిడెంట్ గోపాల్, మండల కార్యదర్శి సురభి రఘు, అంజనేయులు, పవన్ గౌడ్, రాణాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మా జిల్లా ఎన్నికలలో విజేతలుగా లక్ష్మణ్ ప్యానెల్

- పట్టణ విజేతలుగా వంశీ మోహన్ రెడ్డి ప్యానెల్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

పట్టణ కేంద్రంలో సోమవారం ప్రైవేట్ పాఠశాలల సంగం ఎన్నికలలో తస్మా జిల్లా సంఘం అధ్యక్షుడిగా బి లక్ష్మణ్ ప్యానెల్ విజయం సాధించింది. పట్టణంలోని వి వి కన్వెన్షన్ హాల్ జరిగిన ట్రస్మా ఎన్నికలలో ట్రస్మా జిల్లా అధ్యక్షులుగా బి .లక్ష్మణ్ ప్యానెల్ గెలుపొందారు. ఈ ప్యానెల్ లో పి లక్ష్మణ్ అధ్యక్షులుగా,ఆయుఃఖాన్ జనరల్ సెక్రెటరీగా, వేణుగోపాల్ ట్రెజరర్ గా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ప్రకటించారు. పట్టణ ట్రస్మా ఎన్నికలలో వంశీ మోహన్ రెడ్డి ప్యానెల్ గెలుపొందారు.పట్టణ ట్రస్మా అధ్యక్షులుగా, పూజిత రెడ్డి జనరల్ సెక్రెటరీగా, రాఘవేందర్ ట్రెజరర్‌గా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలకు ట్రస్మా ఎన్నికల అసోసియేట్ సభ్యులు ప్రకాష్ బాబు, ఎలక్షన్ కమిటీ నిర్వాహకులు లక్ష్మణ్ గౌడ్, నర్సింగ్ రావు అదేవిధంగా , ఎన్నికల అబ్జర్వర్లుగా రాష్ట్ర ట్రస్మా అధ్యక్షులు మధుసూదన్ , చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడినవి.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ట్రస్మా జనరల్ సెక్రెటరీ రమేష్ రావు, ట్రెజరర్ రాఘవేందర్ రెడ్డి, అదేవిధంగా వనపర్తి జిల్లా ట్రస్మా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ , జనరల్ సెక్రెటరీ పురెంధర్ రెడ్డి, ట్రెజరర్ పాపయ్య , ట్రస్మా ఎగ్జిక్యూటివ్ నెంబర్ కరస్పాండెంట్ శేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహబూబ్నగర్ జిల్లా ట్రస్మా అధ్యక్షులుగా విజేతగా నిలిచిన బి లక్ష్మణ్ పానెల్ నుంచి మహబూబ్‌నగర్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు బి .లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధి కోసం వారి మనుగడ కోసం తమ వంతుగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు , మహబూబ్‌నగర్ జిల్లాలోని పిఎస్టీలు ,వివిధ మండలాల పిఎస్టీలు, మహబూబ్నగర్లోని అన్ని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ మిత్రులు , వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | ఫిబ్రవరి 06, 2024 | www.navatelangana.com

సిఐని సన్మానించిన నాయకులు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన టి శివకుమార్ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్గొన్నారు రాత్రి సన్మానించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అందరు సహాయ సహకారంతో తన వంతు బాధ్యతలు నిర్వహిస్తానని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామలక్ష్మారెడ్డి, మహమూద్, కుమార్, మధు, జూరాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలన్న, జూరాల గ్రామ ఉపసర్పంచ్ మోగిలన్న గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలి : ఎమ్మెల్యే



వనపర్తి :ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం లేకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ ను వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కోరారు.సోమవారం జిల్లా కలెక్టర్తో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి పనులపై సు దీర్ఘంగా చర్చిం చారు.నియోజక వర్గంలో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులు,వేసవిలో తా గునీటి ఎద్దడి రాకు ండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.సాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని పంటల సాగుపై వ్యవసాయ అధికారులను అప్రమత్తం చేయాలని ఆయన కోరారు.వ్యవసాయ శాఖ పరంగా రైతులకు అందించే రాయితీ విత్తనాలను ఎరువులను అందుబాటులో ఉంచా లని ఆయన కలెక్టర్ను కోరారు.ప్రత్యేక అధికారుల పాలనలో ఎక్కడ ఎలాంటి సమస్య లేకుం డా పర్యవేక్షణ ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.

ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్



నవతెలంగాణ - మదనాపురం

గత 18 సంవత్సరాల నుండి ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం నాడు మదనపురం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ భవానికి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం మాత్రం నేటికీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయలేదని, ఉదయము నుండి రాత్రి పడుకునే వరకు ఆశాలు ఆఫ్ లైన్ ,ఆన్లైన్ పనులు చేస్తున్నారని,డెలివరీ సందర్భంగా రెండు మూడు రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద పడిగాపులు కాస్తున్నారన్నారు.ఆశలకు పారితోషకాలు చెల్లించేటప్పుడు షరతులు పెట్టడం వల్ల అతి తక్కువ డబ్బులు అందుతున్నాయని ఆయన చెప్పారు. పని భారం ఒకవైపు బాగా పెరిగిందని, మరోవైపు నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశం అంటుతున్నాయని వెల్లడించారు. ఈ పరిస్థితిలో ప్రభుత్వాలు కనీస వేతనం నెలకు 26,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అనసూయ ,కార్యదర్శి నీలమ్మ, జిలేఖ బేగం,భాగ్యలక్ష్మి, మౌలాన బి, గౌరీ, భాగ్యరాణి, యశోద, జ్యోతి, సలీమా, శారద, కవిత ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు ,అమరచింత మండల కేంద్రాలలో సోమవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు .అమర చింత మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు 72 చెక్కులను, ఆత్మకూరు మండలం పరిషత్ కార్యాలయం నందు 6 చెక్కులను పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ప్రకారం త్వరలోనే తులం బంగారం అందజేస్తామని పేర్కొన్నారు. ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలన కొనసాగుతుందని త్వరలోనే నిజమైన పేదవారికి లబ్ధి చేకూరి ఎందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమరచింత పట్టణంలో మండల తాసిల్దార్ షేక్ చాంద్ పాషా, ఎంపీడీవో జ్యోతి, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ కాజా ,పిసిసి చైర్మన్ కే నాగరాజ్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ , మంగమ్మ,వైస్ చైర్మన్ గోపి, ఆత్మకూరు పట్టణంలో తాసిల్దార్ రాజు, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు , వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్,వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఇష్ట వ్యవహారం సరికాదు

- ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రోటోకాల్ పాటించాలి
- ఇష్టా రీతిని అరికట్టాలని కలెక్టర్ను కలిసిన ఎంపీపీలు,జెడ్పీటీసీలు

నవతెలంగాణ - మదనాపురం/కొత్తకోట

ఎలాంటి ప్రొసీడింగ్స్, శాంక్షన్ కాపీలు లేకుండానే దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి టెంకాయలతో భూమిపూజలు చేపడుతున్నట్లు ఆయా మండలాల ప్రజాప్రతినిధులు ఆరోపించారు.సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మదనాపురం జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్, కొత్తకోట,మదనాపురం ఎంపీపిలు గుంత మౌనిక,జన్ను పద్మావతమ్మలు కలిసి వినతపత్రం అందించారు.ప్రజాస్వామ్యంలో విలువని లేని తరుణంగా జీఎంఆర్ వ్యవహరిస్తూ ఒంటెద్దు పోకడగా నడుస్తున్నట్లు విమర్శలు గుప్పించారు. సాటి వారికి మర్యాదలు ఇవ్వని ఆయన...చేసిందే తమ ఇష్టం అన్న చందంగా ఉందన్నారు.పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో,, ప్రజలను మభ్య పెట్టడానికే...అభివృద్ధి పనులకు ఎలాంటి ప్రొసీడింగ్స్,శాంక్షన్ కాపీలు లేకుండానే సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజలు చేస్తున్నారని గుర్తు చేశారు.ప్రోటోకాల్ పాటించకుండా కేవలం పార్టీయే మమకారం అన్నట్లుగా స్థానిక ప్రజాప్రతినిధులను పిలవకుండా సమన్వయాన్ని పాటించని దేవరకద్ర శాసనసభ్యుడి వ్యవహారం మళ్లీ పునరావృతం కాకుండా ఉండేటట్లు చూడాలని జిల్లా కలెక్టర్ తో వివరించారు.

అనారోగ్యంతో బిఆర్ఎస్ కార్యకర్త మృతి



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త డబ్బ కురుమూర్తి యాదవ్ ఆదివారం నాడు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పిటిసి కృష్ణయ్యయాదవ్ సోమవారం మండల నాయకులతో కలిసి కుటుంబాన్ని పరామర్శించారు.కురుమూర్తి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కురుమూర్తి పార్టీలో కీలకంగా పని చేస్తూ అందరితో అభిమానాన్ని చాటుకునేవాడని కొనియాడారు.వీరి వెంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి,సర్పంచ్ ఆంజనేయులు,నాయకులు వాసిరెడ్డి, సత్యం యాదవ్,దేశీ వెంకటేష్ యాదవ్,శంకర్ యాదవ్, మనోజ్ కుమార్,శ్రీనివాసులు,గడ్డమీది రవి, లక్ష్మణ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

ప్రధాని మోదీ సమస్యలు పరిష్కరించాలి




- వీధి కార్మికుల సంతకాల సేకరణ

నవతెలంగాణ - వనపర్తి : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రధాని మోదీకి పంపేందుకు సిబిటియు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీధి కార్మికులు సంతకాల సేకరణ చేపట్టారు. వనపర్తి పట్టణంలోని తిరుమల కాలనీలో కార్మికుల వీధి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి బిసన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర బిజెపి కార్పొరేటు అనుకూల మతత్వ విధానాలను ప్రతిఘటించాలన్నారు. మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై చార్జి సీటు ప్రకటిదామని ,ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె,గ్రామీణ భారత్ బందు ను జయప్రదం చేద్దామని పిలుపుని చ్చారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికా రానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తి అయిందని, అయినా రైతాంగ, కార్మిక వర్గం ప్రజల సమస్యలను పరిష్కరిం చలేదు. భారత్ వెలిగిపోతుంది. అచ్చే దిన్ ఆయెగా,విశ్వగురు,ఆత్మ నిర్బర్ భారత్,మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమీ ఒరగలేదన్నారు.బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.నేడు ఉద్యోగ కల్పన పడిపోయిందన్నారు.నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందన్నారు. శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయాయన్నారు.ప్రపంచంలో 125 దేశాల్లో ఆకలి సూచీలో భారత్ 11వ స్థానంలో ఉందన్నారు.మానవాభివృద్ధిలో 191 దేశాల్లో ఇండియా 132వ స్థానంలో ఉందన్నారు.హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారం సంతోష జీవన సూచి 2023 ప్రకారం 155 దేశాల్లో భారత్ నూట అరవ స్థానంలో ఉందన్నారు.బిజెపి నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయన్నారు. 2023లో పాలకులు కార్పొరేట్లకు రెండు లక్షల 14 వేల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలను మాఫీ చేశారన్నారు. 2019- 22 మధ్యకాలంలో ఒక శాతం ఉన్న బడా కార్పొరేట్ల వాస్తవ ఆదాయం 30 శాతం వృద్ధి చెందగా,పేదల వాస్తవ ఆదాయం 11 శాతం పడిపో యిందన్నారు.కాబట్టి ఈ విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని ఇంటింటి ప్రచారం చేయాలని సిఐటియు పిలుపు నిచ్చిందన్నారు.కాబట్టి కార్మికులు, రైతులు, కూలీలు పేదలు నూటికి 90 శాతం ప్రజలంతా నరేంద్ర మోడీ మతోన్మాద,కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్. బిన న్న, ర మే ం ష ం, చిన్నయ్య,శంకర్,మన్యం,నాగేంద్రం, స్వామి ,సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు ఆదర్శవంతంగా తయ్యారు కావాలి



నవతెలంగాణ - వనపర్తి : ప్రత్యేకాధికారుల పాలన లో గ్రామాలు ఆదర్శవంతంగా తయారు కావాలని, గ్రామాలను అభివృద్ధి చేయడానికి వారికి ఇది చక్కటి అవకాశమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో సోమవారం ప్రత్యేకాధి కారులకు, పంచాయతీ కార్యదర్శిలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులకు, పంచాయతీ సెక్రెటరీలకు పంచాయతి రాజ్ చట్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా, ప్రత్యేకాధికారులకు తమ బాధ్యతల గురించి డీఎల్పీవో రఘునాథ్, డీపీవో సురేశ్ కుమార్ సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన ఎంతో ఆదర్శవంతంగా ఉండాలని



చెప్పారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా ఈ రెండు అంశాలపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ గ్రామ పంచాయతీలోనూ పారిశుద్ధ్యం, తాగు నీటి విషయంలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అధికారి పనుల్లో తమదైన ముద్ర వేయాలన్నారు. వారంలో రెండుసార్లు ప్రత్యేకాధికారులు గ్రామ పంచాయతీని తప్పక సందర్శించాలని, ఆయా పంచాయతీకి సంబంధించిన ఆస్తుల్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అంతేకాకుండా, ప్రత్యేకాధికారికి పంచాయతి కార్యదర్శికి మధ్య ఎలాంటి కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకొని, ఇరువైపులా సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఇకపోతే, అతి ముఖ్యమైన అంశం తాగునీటి సరఫరా విషయంలో ఏవిధమైన సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. రాబోయేది వేసవి కాలం కాబట్టి అధికారుల పాలనపై మచ్చ పడకుండా ఎప్పటికప్పుడు నీటి సరఫరా విషయం ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ట్యాంకులను క్లోరినేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ గ్రామాల్లో తాగునీటి సమస్యలు, వాటి పరిస్థితులపై పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, మిషన్ భగీరథ ఏఈలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను సత్వరం పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ప్రత్యేకాధికారులకు, పంచాయతి కార్యదర్శులకు పంచాయతి రాజ్ చట్టం ప్రాధాన్యతను తెలియజేశారు. ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం నిర్వహణ, తాగునీరు సరఫరా ప్రాధాన్యతగా పని చేయాలని చెప్పారు. ఫిబ్రవరి 7వ తేదీ నుంచి ఫిబ్రవరి 14 వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు (స్పెషల్ శానిటేషన్ డ్రైవ్) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారం రోజులు గ్రామల్లో పారిశుద్ధ్యం నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. టాయ్ లెట్లు, రోడ్లు, పాఠశాలల్లో శానిటేషన్ సక్రమంగా నిర్వహించాలన్నారు. తాగునీటి విషయంలో పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూసుకోవాల న్నారు. ట్యాంకుల్లో క్లోరినేషన్ చేసి శుభ్రపరచుకోవాలని సూచించారు. ఇంటింటికీ ట్యాప్ కనెక్షన్ ఉందో లేదో మిషన్ భగీరథ యాప్ ద్వారా సర్వే చేసి నిర్ధారించాలని సూచించారు. అదేవిధంగా, ప్రత్యేకాధికారులకు వారి విధుల గురించి వివరించారు. గతంలో గ్రామ పంచాయతీల్లో పని చేసిన సర్పంచులు పంచాయతీ నిధులను ముందస్తుగా తీసుకుని తిరిగి చెల్లించకపోతే వారికి ఎన్ఓసీ ఇచ్చే విషయంలో జాగ్రత్త పడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో నరసింహులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, ప్రత్యేకాధికారులు, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి



నవతెలంగాణ - పానగల్


మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో సమ్మె నోటీసును ఏవో కురుమయ్య , సీనియర్ అసిస్టెంట్ వరమ్మ గారికి,గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిబిటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడుతూ, కేంద్రం బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతన్న, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ హుసే లేదు. నిరుద్యోగం పెరిగి గత 50 సంవత్సరాల గరిష్ట సాయికి చేరింది. పరిశ్రమ వేతల. కార్పొరేట్ సంస్థల లాభాలను పెంచేందుకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయకపోవడంతో గ్రామపంచాయతీ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ఫలితంగా స్థిరమైన వేతనం, పని భద్రత ఉపాధి కరువైపోయింది. కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని. కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి కార్మికులను పర్మినెంట్ చేయాలి. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పాత కేటగిరీలన్నిటిని యధావిధిగా కొనసాగించాలి. విధినిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి నష్టపరిహారం 10 లక్షలు ప్రభుత్వమే ఇవ్వాలి. దీని అమలు పోస్ట్ ఆఫీస్ బీమా పథకం ద్వారా చెల్లించాలి. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలి. జాతీయ స్థాయి రాష్ట్రస్థాయి పండుగలకు సెలవులు మం జూరు చేయాలి. అధికారుల వేధి ంపులు ఆపా లని. బిల్ కలెక్ట ర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని డి మా ం డ్ చేస్తూ, ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని జెయింట్ ప్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్/సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారత స్థాయిలో నిర్వహించాయి. ఈ పిలుపులో మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న ఉద్యోగ కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిబిటియు అనుబంధం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సంబంధించిన అధికారులకు సమ్మె నోటీసులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిబిటియు మండల అధ్యక్షులు సుగ్రీవుడు. మండల ఉపాధ్యక్షులు రంగస్వామి ఎల్లయ్య, బాలకృష్ణ. శివరాజ్. మండల నాయకులు చంద్ గోవిందు. నాగులు. తిరుపతి తదితరులు పాల్గొన్నారు,అభినందనలతో సూర్యవంశం రాము, సిబిటియు జిల్లా సహాయ కార్యదర్శి

సర్పంచులకు ఘన సన్మానం



నవతెలంగాణ - పానగల్

గ్రామ అభివృద్ధి చేయాలన్న ప్రజల సహకారంతోని సాధ్యం అవుతుందని గ్రామ ప్రత్యేకాధికారి విద్యాసాగర్ రెడ్డి అన్నారు సోమవారం రోజు ఆ గ్రామాలు ఏర్పాటు చేసిన సర్పంచుల ఇడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో మంచినీటి సమస్యను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు అదేవిధంగా గ్రామాల్లో పరిశుద్ధమైన దృష్టి సాధించాలని వారు సూచించారు వారు సూచించారు ఐదు సంవత్సరాలు పాటు గ్రామ సర్పంచులు వార్డు సభ్యులు చేసిన సేవలను మరువరాన్ని అన్నారు తెల్ల రాళ్లపల్లి తండాలో సోమవారం రోజు సర్పంచులు, వార్డు సభ్యులు ఘనంగా సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా స్పెషల్ అధికారి విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారంతోనే ముందుకు పోతామని వారు సూచించారు ప్రధానంగా పరిశుద్ధంపై దృష్టి పెట్టాలని, గ్రామ మంచినీటి సమస్యలు పరిష్కారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు గత ఐదు సంవత్సరాలు పాటు సర్పంచులు వాట్స్ సభ్యులు కృషి చేయడం వల్ల గ్రామం అభివృద్ధి జరిగిందని వారు సూచించారు అభివృద్ధికి అందరూ సహకారం ఉండాలని వారు సూచించారు ఈ సందర్భంగా సర్పంచ్



మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పాటు ప్రజలు ఇచ్చిన బాధ్యతను స్వీకరిస్తూ ప్రజల సహకారంతోనే గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి చేయడానికి ప్రజల సహకారంతోనే సాధ్యం అయిందని వారు సూచించారు ఈ గ్రామంలో మంచినీటి సమస్యలతో ప్రజలు సతమత అవుతుంటే సొంతం విరాలతోనే వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసి ప్రజల దాహం తీర్చడం జరిగింది అన్నారు అంతే కాకుండా గ్రాములు ముఖ్యమైన అంశాన్ని గ్రామసభలు గ?

%శ05/02, 5:52 జూఎరి ధీుశ్రీుఖఖుఎ తీవజూశీతీవతీ%: ప్రధానంగా పరిశుద్ధంపై కేంద్రకరించి పనిచేయడం జరిగింది దాని ఫలితంగానే అధికారులు గుర్తించి అవార్డు పత్రాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు వైకుంఠధామం నర్సరీ పల్లె ప్రకృతి , పార్క్ ఎన్నో కార్యక్రమాన్ని చేయడం జరిగింది వారు గుర్తు చేశారు ఈ గ్రామాన్ని అభివృద్ధి దశలో నడిపించడం జరిగిందని వారు సూచించారు తండాలు ఏర్పడటం తర్వాత మా గ్రామపంచాయతీ ఏర్పడం జరిగింది ఆ గ్రామపంచాయతీలో నన్ను ఎన్నుకోవడంతో ఐదు సంవత్సరాలు పాటు ప్రజల అందుబాటులో ఉంటూ ప్రజల సహకారంతోనే అభివృద్ధి దశలో గ్రామపంచాయతీ తీసుకు వెళ్లడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్మదా ప్రధాన ఉపాధ్యాయులు బిచ్చ నాయక్ రవీందర్ రెడ్డి ఆశ అంగన్వాడి కార్యకర్తలు ఉపాధి సిబ్బంది సూమ్ల నాయక్ సునీత సింగిల్ డైరెక్టర్ బిల్లీ నాయక్ మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ మాజీ సర్పంచ్ శాంతమ్మ ఉప సర్పంచ్ బుజ్జమ్మ తెలంగాణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్య నాయక్ గ్రామ గ్రామ దాత ఆరు బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న స్పెషల్ అధికారి విద్యాసాగర్ రెడ్డి సర్పంచులకు వార్డ సభ్యుల ఘనంగా సన్మానం అధికారులు గ్రామ ప్రజలు దృశ్యం

పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ - ఆత్మకూరు

అమర చింత మండల కేంద్రంలోని సిపిఐ(ఎం)పార్టీ కార్యాలయాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ,టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ సోమవారం సందర్శించారు .ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ, వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి పట్టణంలోని పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు .ముఖ్యంగా దుబ్బాయి కుంటలోని ప్లాట్ల సమస్యను పరిష్కారం చేయాలని అదే విధంగా పట్టణంలో ఎస్బిఐ బ్యాంకు ఏర్పాటు , జూనియర్ కళాశాల ఏర్పాటు ,ప్రభుత్వ హాస్పిటల్ ను పిహెచ్ సి గా గుర్తించడం, అమర చింత పట్టణానికి బస్సులు నడపడం పై పలు సమస్యల గురించి వివరించగా ఎమ్మెల్యే స్పందించి పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు బి వెంకటేష్ ,ఆర్.ఎస్.రమేష్,ఎస్.అజయ్, అనంతమ్మ ఏ బుచ్చన్న ,రాఘవేందర్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అయుబ్ ఖాన్,పట్టణం అధ్యక్షులు అరుణ్ కుమార్, సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

- జిల్లా కలెక్టర్ను కలిసిన జెడ్పీటీసి కృష్ణయ్య యాదవ్

మదనాపురం : మండలంలోని ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ సోమవారం నాడు వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ని కలిసి విన్నవించారు.సోమవారం గ్రామాల్లోని సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు.సిసి రోడ్లు చేపట్టేందుకు ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులను విడుదల చేసి ప్రజల శ్రేయస్సుకు తోడ్పడాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...సానుకూలంగా స్పందించారని జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ వివరించారు

సర్కిల్ ఇన్స్పెక్టర్కి సన్మానం



పెబ్బేరు; బదిలీపై కొత్తకోట సిఐగా వచ్చిన రత్నంని కొత్తకోట సర్కిల్ ఎ పోలీస్ స్టేషన్ లో పెబ్బే రు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతుతన సర్కి ల్లో వున్న మండలాలలో శాంతి భద్రతల విషయంలో ప్రతి పౌరుడు,రాజకీయ నాయకులు తమ శాఖకు సహకరించాలని.రాజ్యాంగ స్ఫూర్తితో శాంతి భద్రతలు నెలకొల్పాలని కోరారు.ఈ కార్యక్రమం వనపర్తి ఎ.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,జిల్లా బీసీ సెల్ నాయకులు రాములు యాదవ్, మండల నాయకులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నాస్తిక మేళా కరపత్రాల విడుదల



ఆత్మకూరు : అమరచింత పట్టణంలో సోమవారం ఫిబ్రవరి 10 11 తేదీలలో గుంటూరు జిల్లా చార్వాకాలో జరుగు 32వ జాతీయ నాస్తిక మేళాను జయప్రదం జయప్రదం చేయాలని అమరచింతలో జాతీయ నాస్తి క మేల కర పత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా నాస్తి సమాజవనపర్తి జిల్లా కార్యదర్శి భాస్కర్.మాట్లాడుతూ.భారత పౌరులలో శాస్త్రీయమైన ఆలోచన నింపడానికి 1973 సంవత్సరంలో ప్రగతి విద్య వనం స్థాపించారు. అదే నేటి చారువాకంగా రూపుదిద్దింది.50 ఏళ్లు నిండిన సందర్భంగా.. ఈనెల 10 11 తేదీలలో నాసిక మేళాలు నిర్వహించనున్నట్లు వివరించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అయోధ్య రామాలయం సాకుతో దేశంలో మత విద్వేషాలు. పెంచిపోసిస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు లౌకిక రాజ్యాంగ ఉన్న భారతదేశంలో ఒకే మతాన్ని పెంచిపోసిస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవడం కొరకు మతాలను కేవలం రాజకీయాల చుట్టూ తిప్పుతూ అభివృద్ధిని మరచి ప్రైవేటు ని ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగాల నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో.ఎస్.పిశ్యాంసుందర్ ఎ.బుచ్చన్న.ఎస్.రాజు. ప్రసాదు.ఎస్.అజయ్ ఎ.అబ్రహం సి.రాజు.ఎ.సౌలు. ఆర్ఎన్.రమేష్. ఎస్.పకాష్.. కూతుబ్.వినోద్ , టాకీ ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ - వనపర్తి : బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మా పూలే వంటి ఎందరో మహనీయుల మార్గం అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందన్ లాల్ పవార్ అన్నారు. సోమవారము సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో కెవిపిఎస్ ముద్రించిన క్యాలెండర్ మరియు డైరీ ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. సమాజం మార్పు కోసం మహనీయులు ఎంతో కృషి చేశారని ఆయన మార్గంలో నడవాలంటే సమాజంలోని అన్ని వివక్షతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని అన్నారు ఈ క్యాలెండర్ను డైరీని ముద్రించడం ఎంతో అభినందించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ జిల్లా అధ్యక్షుడు గంధం భగత్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు ప్రజాకవి జనజ్వాల కెవిపిఎస్ నాయకులు జిల్లా నాయకులు సాంబయ్య నరసింహ శేఖర్ శివ రంజిత్ మన్నెం తదితరులు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కి 75 ఫిర్యాదులు

నవతెలంగాణ వనపర్తి : ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి 75 ఫిర్యాదులు వచ్చాయి. సోమవారం కలెక్టరేట్లోని ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సీపీవో వెంకటరమణ, డి ఆర్ డి ఓ నరసింహులు ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యల్ని సత్వరం పరిష్కరించాలని వారు సంబంధిత అధికారులకు సూచన చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం ఫిబ్రవరి 6, 2024 www.navatelangana.com

మేట్లను ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు గుర్తించాలి



నవతెలంగాణ- తెలకపల్లి

జిల్లాలోని సీనియర్ మేట్లను ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా గుర్తించి గౌరవ వేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ అన్నారు. సోమవారం తెలకపల్లి మండల ఎంపీడీవో జెటమోని భాస్కర్‌కు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలతో పాటు పనిచేస్తూ మేట్లుగా కొనసాగుతూ కనీస గౌరవేతనం కూడా లేకుండ పనిసేస్తున్న సీనియర్ మేట్లను ఫిల్డ్ అసిటెంట్లు గా గుర్తించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గోపాసు లక్ష్మణ్ మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నందిపేట భాస్కర్ సీనియర్ మెట్ల సంఘం మండల అధ్యక్షుడు చిన్న రాయుడు ఉపాధ్యక్షుడు పర్శ రాము కార్యదర్శి అర్చన కమిటీ సభ్యులు జహంగీర్ దశరథం బాలస్వామి శివ తదితరులు పాల్గొన్నారు.

మేస్ కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవ తెలంగాణ కందనూలు

పెండింగుల్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ అన్నారు. నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్లో సోమవారం ఎస్ఎఫ్ఐ సభ్యత నమోదు చేశారు. ఈ సందర్భంగా తారా సింగ్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుకూలంగా మిస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక విద్యార్థికి రోజుకు 30 రూపాయలు ఇవ్వడం వలన నాణ్యమైన భోజనం విద్యార్థులకు పెట్టడం లేదని వారన్నారు 30 రూపాయలకు కనీసం ఉదయం పూట టిఫిన్ వచ్చే పరిస్థితి లేదన్నారు స్కాలర్ షిఫ్ తో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి



ప్రభుత్వమే హాస్టల్లో వసతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మణ్ పాల్గొన్నారు

ఈవీఎంల తనిఖీలను పారదర్శకంగా నిర్వహించాలి

- **కలెక్టర్ ఉదయ్ కుమార్**

నవ తెలంగాణ - కందనూలు

జిల్లాలో ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ(ఎఫ్ఎల్‌సీ) ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేటి నుంచి ఈనెల 14 వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకప్‌ను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఇంజనీరింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టం ఉదయ్ కుమార్ సూచించారు.సోమవారం ఉదయం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రారంభమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి స్థాయి తనిఖీల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ నియమించిన నోడల్ అధికారి(అదనపు కలెక్టర్ రెవెన్యూ) సీతారామారావు పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న నాగర్ కర్నూలు పార్లమెంట్



ఎన్నికలను పురస్కరించుకుని వివిధ పార్టీల నాయకుల సమక్షాన చేపడుతున్న ఈవీఎం తనిఖీ కార్యక్రమల వివ రాలను అదనపు కలెక్టర్‌తో తెలుసుకున్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఏ ఒక్కరి సెల్‌ఫోన్లను అనుమతించొద్దని కలెక్టర్ భద్రాతా సిబ్బందిని ఆదేశించారు. నాగర్‌కర్నూలు జిల్లాలోని అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించిన 1300 ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాలను రానున్న పది రోజుల్లో బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ వివి ప్యాట్ ల పూర్తిస్థాయి పనితీరు తనిఖీలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద భద్రపరిచిన వివి ప్యాట్ల గోదామును కలెక్టర్ తనిఖీ చేసి రిజిస్టర్లు సంతకం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన ఈవీఎంల ప్రత్యేక ఇంజనీర్ అధికారులు అమోద్ కుమార్, జావిద్ అత్తర్, అనీష్ యాదవ్, ఆర్ శీను వారి బృందం, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు జాకిర్ అలీ, కార్తీక్ కుమార్, డీటీలు రఘు, బాలరాజ్, ఈడియం నరేష్, ఎన్ఐసి కోఆర్డినేటర్ అర్షద్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బాలకృష్ణ, కురుమయ్య, హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు..

'ప్రజావాణి' ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

- **కలెక్టర్ ఉదయ్ కుమార్**

నవ తెలంగాణ - కందనూలు

ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యా లయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల



ద్వారా 80 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజలు నమ్మకంతో ఎంతో దూరం నుంచి వచ్చి ఫిర్యా దులు చేస్తారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, పిడి డిఆర్డిఏ నర్సింగ్ రావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానది జలాలపై తెలంగాణ వాటా తేల్చాలి : ప్రొఫెసర్ కోదండరార్

నవతెలంగాణ- కల్వకుర్తి

కృష్ణానది జనాలపై తెలంగాణ వాటాను వెంటనే తేల్చాలని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. కల్వకుర్తి పట్టణంలో సోమవారం వివిధ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం కోదండరాం మాట్లాడుతూ తెలంగాణకు రావలసిన కృష్ణ జిల్లాల వాటాను ఆంధ్ర పాలకులు దోచుకుంటుంటే గత పాలకులు చోద్యం చూశారని ఆయన మండిపడ్డారు. కల్వకుర్తి ప్రాంతంలో



నిరంతర ఉద్యమాలు నాకు ఎంతో సంతోషం కలిగించాయని అన్నారు. కల్వకుర్తి ప్రాంత వాసుల కోరిక మేరకు ఈ ప్రాంతానికి రావడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం మంచి పరిణామమని, ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు సదానందం గౌడ్, కానుగుల జంగయ్య, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి :కలెక్టర్

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

పదవ తరగతిలోవెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి, ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణత 100శాతానికి చేరుకోవాలని నాగర్ కర్నూల్ కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల సబ్జెక్టుల వివరాలను విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. అదేవిధంగాప్రత్యేక తరగతులకు హాజరయ్యే సబ్జెక్ట్ ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ఉదయ్ కుమార్ పదవ తరగతి పరీక్షకు ఎంతమంది విద్యార్థిని విద్యార్థులు అవుతున్నారని ప్రధానోపాధ్యాయుని అడగగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదిలేటి ప్రస్తుతం పదవ తరగతిలో 123 మంది విద్యార్థులు చదువుతున్నారని, గత



సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి కలెక్టర్ ఉదయ్ కుమార్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ కుమార్ మాట్లాడుతూపదో తరగతి ఫలితాలు గతేడాది కంటే మెరుగు ఉడాలని. పక్క ప్రణాళిక ప్రకారం చేసిన బోధన ను చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.వెనుకబడిన విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పరీక్షలకు ఇంకా 42 రోజుల సమయం ఉందన్నారు. అంతలోపు పాఠ్యాంశాలలో వెనుకబడిన విద్యార్థులనుపాస్ అయ్యేస్థాయికి తీసుకు రావాలన్నారు.ఆంగ్లం, గణితం శాస్త్రాల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అలాగే విద్యార్థులు మిగతా అన్ని సబ్జెక్టులలో ప్రతిరోజు పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావాలన్నారు ఉపాధ్యాయులకు సూచించారు.పరీక్షల్లో చక్కని ప్రతిభ చూపి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ విద్యార్థులకు సూచించారు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

న్యాయపరమైన చిక్కులను తొలగించి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని జిల్లా విస్తృత స్థాయి సమావేశం డిమాండ్ చేసింది. విద్యా రంగం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తీర్మానాలు చేశారు.. జిఓ 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరిని స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని, ఆగిపోయిన స్పౌజ్ బదిలీలను పూర్తి చేయాలని తీర్మానం చేశారు. సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, పండిట్, పిఇటి ల అప్గ్రేడేషన్ సమస్యను పరిష్కరించి పండిట్, పిఇటి లకు ప్రమోషన్స్ ఇవ్వాలని,



పెండింగ్ లో ఉన్న మూడు డిఏ లను వెంటనే విడుదల చేయాలని ఈ సమావేశం తీర్మానం చేసింది. ఉన్నత పాఠశాలలో జూనియర్, రికార్డ్ అసిస్టెంట్స్ ని నియమించాలని, పాఠశాలల అరిశు భ్రతకై పారిశుధ్య కార్మికులను నియమించాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింప చేసి ఉద్యోగులతో సమానంగా అన్ని సెలవులు వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అవాజ్ రాష్ట్ర అధ్యక్షులు అబ్బాస్ రాష్ట్ర కార్యదర్శి రవి ప్రసాద్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ నాయక్ ప్రధాన కార్యదర్శి డా.శ్రీధర్ శర్మ తిమ్మాజీపేట ఎంఈఓ శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి రమాదేవి చిన్నయ్య జిల్లా కోశాధికారి బాలరాజు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శులు కొర్ర శంకర్ ఎం.శ్రీనివాస్ రామేశ్వరయ్య రామచంద్రు కేతవత్ శంకర్ చంద్రశేఖర్ మహేష్ బాబు లలిత బాయి ఆర్ లక్ష్మణ్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్

సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ సచివాలయంలో గిరిజన సంఘం నాయకుడు కొల్లాపూర్ మూడావత్ హన్మంతు నాయక్ నాయకులు కేతావత్ శంకర్ నాయక్ ముక్కిడిగుండం మాజీ సర్పంచ్ దేశావత్ బోజ్యా నాయక్ కేతావత్ లోక్యా నాయక్ యంగంపల్లి తండా మాజీ సర్పంచ్ సుగుణావత్ గోపి నాయక్ గారుల ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు శ్రీరాములు నాయక్ రాజు నాయక్ శ్రీను నాయక్ సీతారాం నాయక్ తదితరులు పాల్గొని వినతి పత్రాన్ని ఇచ్చారు.

సైన్స్ ఉపాధ్యాయులు విద్యా బోధన జరపాలి

నవతెలంగాణ- కందనూలు

జీవ,భౌతికశాస్త్ర పాఠ్యాంశాల పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంచేలా సైన్సు ఉపాధ్యాయుల విద్యా బోధన ప్రయోగాలతో జరగాలని డీఈవో డాక్టర్ గోవిందరాజులు అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆ ధ్వర్యంలో హైదరాబాద్ సైన్స్ అకాడమీ వారి సహకారంతో జిల్లాలోని జీవశాస్త్రం, భౌతిక రసాయన శాస్త్రం ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణా తరగతులను సోమవారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల జిల్లాస్థాయి భౌతిక రసాయన, జీవశాస్త్ర ప్రయోగాల శిక్షణా తరగతులను డీఈఓ గోవిందరాజులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజ్, సైన్స్ అకాడమి మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ ఎస్.రేవతి, సత్యానందం, శోభారాణి, భౌతిక రసాయన జీవశాస్త్ర ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షుడు పలువురు ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

మంత్రి జూపల్లికృష్ణా రావు సహకారం తో 6వ వార్డులో 15శాతం రాష్ట్ర ఫైనాన్స్ నిధుల నుంచి మంజూరైన డ్రైనేజీ, మంచినీటి పైపు లైన్ పనులను కౌన్సిలర్ మేకల రమ్య కుమారి, నాగరాజు లు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో ప్రజలకు పారిశుద్ధ్యపరంగా నీటి సరఫరా,వీధి దీపాలు ,ఇతరత్రా ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు మున్సిపాలిటీ వర్క్ ఇన్స్పెక్టర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దూరయ్య, మెహదీ నవాజ్, 6వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి యువసేన నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

16న కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ మండల కేంద్రంలో ఈ నెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సోమవారం ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు నాగర్ కర్నూలు మండలం పెద్ద ముద్దనూరు పిపి యూనిట్ పిఎస్సి డాక్టర్లకు డా. కృష్ణ డా. నారాయణస్వామిలకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో కార్మికులకు రైతులకు వ్యవసాయ కార్మికులకు ఒరగబెట్టింది ఏం లేదని కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు ఊడిగం చేశారు తప్ప, పేదలను నిరుపేదలుగా చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మిన ఘనత బిజెపిదే అనిఅన్నారు. ఆశా వర్కర్లకు ఎన్ హెచ్ ఎం కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా నాయకురాలు జయశ్రీ లక్ష్మి అమీనా సుజాత శకుంతల సువర్ణ చంద్రకళ లక్ష్మి గౌరమ్మ కృష్ణవేణి భాగ్యమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

నవ తెలంగాణ వెల్దండ

ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న వారి సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అంజనేయులు అన్నారు. కేంద్ర బిజెపి కార్పొరేట్, మతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త నిర్వహించ తలపెట్టిన కార్మికుల సమ్మె గ్రామీణ బందులో భాగంగా సోమవారం వెల్దండ మండల కేంద్రంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) మండల కమిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి .ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, వంట షెడ్లు, వంట పాత్రలు అవసరమైన గ్యాస్ సబ్సిడీకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి రెండు జాతల కాటన్ దుస్తులు, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పిస్తూ సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని అన్నారు. స్కీం వర్కర్లందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మధ్యాహ్న భోజన పథకానికి ఎక్కువ బడ్జెట్ కేటాయించాలన్నారు. 16న జరిగే సార్వత్రిక సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులందరూ విధిగా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు జహీదా, నరసింహ, శ్రీశైల, యాదమ్మ, పుష్ప, రంగమ్మ , జ్యోతి , స్వరూప, రేణుక, సావిత్రమ్మ , నానుకు పాల్గొన్నారు.

జీపీ, ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

నవతెలంగాణ -తెలకపల్లి

ఇటివల పదవి విరమణ చేసిన మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ సి వెంకట్ రెడ్డి కి, మరియు వార్డు సభ్యుల కు సోమవారం గ్రామ ప్రజలు, యువకులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రత్యేక అధికారి ఎంపిడిఓ భాస్కర్ పంచాయతీ కార్యదర్శి అనిత సింగిల్ విండో డైరెక్టర్ అచ్యుత రెడ్డి వార్డు సభ్యులు కృష్ణయ్య . కేశవులు కరుణాకర్ రాధా కృష్ణ జయమ్మ.బక్కమ్మ.లక్ష్మి.చిన్నమ్మ.లతో పాటు గ్రామ పెద్దలు శంకర్ గౌడ్ శేఖర్ శశికుమార్ రెడ్డి పురుషోత్తం గౌడ్ పర్వతాలు మాజీ ఎంపీటీసీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

నవ తెలంగాణ- అచ్చంపేట

పట్టణంలోని ప్రభుత్వ బాలి కల జూనియర్ కళాశాలలో సిబి యం ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యా హ్న భోజనం ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు మధ్యాహ్న భోజన సౌకర్యం లేక పోవడంతో ఎన్నో అవస్థలు పడుతున్నారని దాన్ని గమనించి సిపిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గౌరీ శంకర్, కటకం రఘు, కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ లెక్చరర్లు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షల

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్



గాయత్రీ ఎడ్యుకేషన్స్ చైర్మన్ సూరగౌని శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా గౌడ సంఘం నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్, వంగభాస్కర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషిని అయు ధంగా మలచి..పేద ప్రజలకు, కొల్లాపూర్ ప్రాంత యువకులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ మెరుగైన విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నందుకు కొల్లాపూర్ యువకుల తరుపున వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురకొండ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

నవతెలంగాణ -వంగూరు



అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని రంగాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ చెరువు పనులు సీసీ రోడ్లు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతా మని తెలిపారు. అదేవిధంగా ఎన్నికలలో ఇచ్చిన హామీల కార్యక్ర మంలో భాగంగా ఈ 15 రోజులలో రెండు గ్యారెంటీలు కూడా ప్రవేశ పెడతామని తెలిపారు. ఉచిత కరెంటు 500 కి సిలిండర్ ఇచ్చే కార్యక్రమాన్ని కి శ్రీకారం చుడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పండిత్రావం సర్పంచి ఝాన్సీ ఉప సర్పంచ్ రాజు అచ్చంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య యాదగిరిరావు తాహసిల్దార్ కిరణ్మయి ఎంపీడీవో విజయభాస్కర్ ఎంఈఓ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పంచాయతీ ప్రజాప్రతినిధుల పదవి విరమణ

వంగూరు : మండలంలోని రంగాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధుల పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భం గ్రామ ప్రజలు ఈ 5 సంవత్సరాల కాలం లో జరిగిన అభివృద్ధి పనుల గురించి హర్షం వ్యక్తం చేశారు. రాబోయే పాలకవర్గాలు వీరిని ఆదర్శంగా తీసుకుని మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి అన్నారు. సర్పంచ్ చింత ఝాన్సీ మాట్లాడుతూ గెలిచిన తరువాత మొదటి సారిగా మా గ్రామానికి విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ కు శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం సర్పంచ్ చింత ఝాన్సీ ఉపసర్పంచ్ దివిటి రాజు ను వార్డ్ మెంబెర్స్ ని సన్మానించారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ సంధ్య నర్సింహారెడ్డి , వార్డ్ మెంబెర్స్,కో ఆప్షన్ సభ్యులు తాహసిల్దార్ కిరణ్మయి ఎంపీడీవో విజయభాస్కర్ ఎంఈఓ శంకర్ నాయక్ ఎంపీ ఓ ఏ ఈ ఓ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేయోద్దు

వంగూరు : మండలంలోని తిప్పారెడ్డిపల్లి గ్రామంలో సుమారు 60 మంది రైతులు తమ పొలాలకు వెళ్లడానికి వందల సంవత్సరాల నుంచి ఉన్న దారికి అగ్రవర్ణ కులానికి చెందిన రైతు యాదగిరిరావు దారికి కంపవేసి ఈ దారి గుండా రైతులను నడవనివ్వనని ఇబ్బందులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని రైతులు తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. రైతులు చెప్పిన వివరాల ప్రకారం యాదగిరిరావు అనే రైతు పొలానికి ఒకవైపున నక్షబాట ఉండటం తదితమే, ఇంకో వైపున ఇద్దరు రైతులు కలిసి తాత ముత్తాతల కాలంలో డొంక బాట విడుచుకుంది. ప్రస్తుతం ఓ పెద్దమనిషి రాజకీయ పలుకుబడితో రాజకీయ కుట్ర విభేదాలతో ఈ డొంక బాట నా పట్టా పొలం కావున ఇక్కడ నుంచి దారి ఇవ్వననడం మిగతా పొలాలకు వెళ్లే రైతులకు 60 మందికి ఇబ్బంది కలుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తహసీల్దార్ ఇబ్బంది కలగకుండా సర్వే నిర్వహించి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు ఉన్నారు.

అచ్చంపేట ఎస్సైకి సన్నానం

నవ తెలంగాణ అచ్చంపేట

బదిలీపై అచ్చంపేట ఎస్సైగా వచ్చిన రాములును సోమవారం అచ్చంపేట తాలూకా ఐఎన్టీయూసీ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పజలు పోలీస్ వ్యవస్థను ఫ్రెండ్లీ పోలీసుగా భావించి వారికి సహకరించాలన్నారు.అలాగే పోలీసులు కూడా ప్రజలతో మర్యాధపూర్వకంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమలో తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ,బల్మూర్ మండల్ ప్రెసిడెంట్ చందు నాయక్ , తాలూకా ఉపాధ్యక్షుడు శ్రీరామ్, తాలూకా జర్నలి సెక్రటరీ వెంకటేష్ , ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు మౌలానా,ఉపాధ్యక్షుడు స్వామి గౌడ్, ఉన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని గొల్లోనీపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఘనంగా స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా సాయి గణేష్, ఎంఈఓ గా కళ్యాణ్, ఈ ఒక శ్రీకాంత్ ం మరో 15 మంది విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధిించారు.అనంతరం పాఠశాల లో నిర్వహించిన సమావేశంలో ప్రతిభ ఆధారంగా అందరూ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులురవి,పావనిటీచర్, యాదగిరి పాల్గొన్నారు.

చరకొండ ఎస్ఐ కి సన్మానం..

నవ తెలంగాణ వెల్దండ

చారకొండ నూతనంగా నియమితులైన ఎస్ఐ రాజశేఖర్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బలరాం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్తాఫ , సహదేవ్, పర్వతాలు,రామచంద్రి, నగేష్,శంకర్, మల్లికార్జున్, అంజయ్య, కృష్ణయ్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు నందు ఉద్యోగాల ప్రకటన

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు ఫర్ ఎక్స్ పిడిటిఎస్ ట్రయిల్ అండ్ డిస్పోజల్ ఆఫ్ రేప్ అండ్ ఫోక్సో ఆక్ట్ నందు కాంట్రాక్ట్ పద్ధతిలో రెండు సంవత్సరాల కాల వ్యవధి తో పని చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డి. రాజేష్ బాబు ప్రకటన విడుదల చేశారు.దరఖాస్తులను ఆర్డినరీ పోస్ట్, స్పీడ్ పోస్ట్, కొరియర్ ద్వారా మాత్రమే పంపాలి. డైరెక్టుగా తీసుకొనబడదు. దరఖాస్తుదారులు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి,నాగర్ కర్నూల్. చిరునామాకు16.02.2024 సాయంత్రం ఐదు గంటల వరకు పంపగలరు.

ఉపాధి పనుల పరిశీలన

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని శాయినపల్లి గ్రామములో జరుగుచున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీఓ కృష్ణయ్య పరిశీలించారు.కూలీలకు సక్రమంగా డబ్బులు అందుతున్నాయా లేదా అని తెలుసుకొని అదే విధంగా కొలత ప్రకారం పనులు చేస్తే నీకు సరైన కూలీ పడుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాములు, ఎంపీవో, మల్లికార్జున్,ఏపీవో, రమేష్, టి ఏ., లక్ష్మీనారాయణ, ఎఫ్. ఏ. క్రమం తప్పకుండ పనికి వస్తే కలుగు లాభాల గురించి ఎంపీడీఓ కూలీలకు వివరించారు.

విజార్డ్ పోటీలో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- తెలకపల్లి

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ వారు నిర్వహించిన మండల స్థాయి స్పెల్ విజార్డ్ , డ్రామా పోటీలలో మండల పరిధిలోని కౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అంజలి స్పెల్ విజార్డ్ పోటీలో ప్రథమ స్థానం సాధించి జిల్లా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ సోమవారం తెలిపారు. అదేవిధంగా డ్రామా కాంపిటీషన్ యందు కూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గౌరెడ్డిపల్లి విద్యార్థులు సాయి తేజ ,చింటూ, రామాంజనేయులు, చందు సాగర్, చరణ్ తేజ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో ఆయా అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారిని గైడ్ చేసిన ఆంగ్ల ఉపాధ్యాయులు కంచర్ల శివప్రసాద్ గారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం మల్లికార్జున్ ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడల పై వ్యాయామ ఉపాధ్యాయుల సమీక్ష

నవతెలంగాణ కందనూలు

జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో ఈ నెల 6న నాగర్ కర్నూల్ జిల్లా పాఠశాల స్థాయి క్రీడల వార్షిక సమీక్ష 2023-24 సంవత్సరానికి సంబంధించిన సమావేశం నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులుడిగా కురుమూర్తి

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ మండల సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఏమార్పిఎస్ అధ్యక్షులు వీరపాగ చంద్రబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సల్వాది వెంకటస్వామి మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాల మేరకు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పుట్టపాక కురుమూర్తికి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వీరపాగ చంద్రబాబుకు మాదిగ, జిల్లా అక్కడ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ సల్వాది వెంకటస్వామి మాదిగ అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుడుగు కృష్ణ, వీరపాగ పరశురాములు పాల్గొన్నారు.

నూతన ఎస్సైగా నాగ శేఖర్ రెడ్డి

నవతెలంగాణ. - బిజినేపల్లి

మండల నూతన ఎస్సైగా నాగ శేఖర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో గద్వాల జిల్లాలో ఎస్సైగా విధులు నిర్వహించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ రాములు యాదవ్ అచ్చంపేట తాలూకాకు బదిలీఅయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ స్టేషనుకుశీప వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అదేవిధంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
మంగళవారం ఫిబ్రవరి 6, 2024 www.navatelangana.com

పారదర్శకంగా ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను నిర్వహించాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. రాష్ట్రఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. సోమవారం జిల్లాలోని ఈవీఎం గోడౌన్‌లో ఈవీఎం మెషిన్ల లెవెల్ చెకింగ్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోకసభ 2024 సాదారణ ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం, న్యూ డిల్లీ సూచనల మేరకు.. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, హైదరాబాద్ వారు జారీ చేసిన ఆదేశాల మేరకు.. ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందం అధ్వర్యంలో జిల్లాలోని 803 బీయూలు, 881 సీయూలు, 864 వీవీప్యాట్ లకు జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో మొదటి స్థాయి తనిఖీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయండి : ఎమ్మెల్యే



జోగుదాంబ గద్వాల : దేశ రాజధాని ఢిల్లీ లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి , ఎంపీ రాము లును కలిసి సెంట్రల్ స్కూల్ ఎడ్యూకేషన్ సెక్రటరీ సంజయ్ కుమా ర్‌కి గద్వాల నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం అందజేశారు.గద్వాల నియోజక వర్గంలో విద్యభి వృద్ధికి జాతీయ విద్యా సంస్థ లైన కేంద్రీయ విద్యాలయంను మల్దకల్ మండలంలో జవహర్ నవోదయ విద్యాలయంను కేటీ దొడ్డి మండ లంలో ఏర్పాటు చేయాలనీ గద్వాల తాలూకా విద్యాభివృద్ధిలో వెనుకబడి ఉందని పేర్కొన్నారు.సరైన విద్యా ప్రమాణాలను తమ నియోజకవర్గ విద్యార్థులు అందుకోలేక పోతు న్నారని, అందుచేత జాతీయ స్థాయిలో రాణించలేకపోతున్నారని, కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేసి విద్యభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఇందుకు గాను సెక్రటరీ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

• మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఊట్కూర్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయనున్నట్లు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం కాకుండా కళ్యాణ లక్ష్మి చెక్కులతో ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ వనజ , తహసీల్దార్ శివ శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్ కుమార్, కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ రహమాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, మండల నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి, మోహన్ రెడ్డి , ఉట్కూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు లింగం , మల్లెపల్లి అశోక్ , రవికుమార్, కుర్షిద్ సహబ్, రెవెన్యూ అధికారులు , సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు శిక్షణ



ఊట్కూర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పులిమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఊట్కూర్‌లోని రైతు వేదిక భవనంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలకు జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రల పంపిణీపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమానికి డాక్టర్ భవాని డాక్టర్ నరేందర్ పులిమామిడి, ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్ ,పర్యవేక్షకులు నరసింహులు ,మణిమాల సురేష్, ఉపాధ్యాయులు ,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ



అలంపూర్ : 26 ఏళ్ల కేవీపీఎస్ సామాజిక ఉద్యమ ప్రస్థానంలో డైరీ ప్రచురించడం వల్ల అది సామాజిక ఉద్యమకారులకు కరదీపికగా ఉంటుందని అలంపూర్ ఎస్సై నాగరాజు అన్నారు. సోమ వారం అలంపూర్ పోలీస్ స్టేషన్ లో 2024 సంవత్సరం డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల జీవిత ముఖ్య ఘట్టాలు రాజ్యాంగం కల్పించిన చట్టాలు, జీవోలు అనేకం ప్రచురించి సామాజిక ఉద్యమకారుల చేతుల్లో ఒక కరదీపికగా రూపొందించారన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే, అంబేద్కర్, పెరియార్ రామస్వామి, కారల్‌మార్క్స్ లాంటి మహనీయుల ఆలోచన విధా నాన్ని అలవర్చుకోవాలని, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు మహ నీయులు ఎంతో కృషి చేశారని అన్నారు. డైరీ ప్రచురించిన కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కేవీ పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, అలంపూర్ మండల అధ్యక్షుడు వెంకట స్వామి, కార్యదర్శి నాగరాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న, నరసింహ, గంగన్న, హెడ్‌కానిస్టేబుల్ సుంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో ఇస్లామిక్ ఎగ్జిబిషన్



ఊట్కూర్ : మండలకేంద్రంలోని మదర్స ఆమదుల్ హసీబ్ లీల బనాద్‌లో ఇస్లామిక్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు రకరకాల పరికరాలను తయారు చేసి ఎగ్జిబిషన్‌లో పెట్టారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎగ్జిబిషన్‌ను తిలకించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మదర్సా నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

క్రిష్ణా : మండలానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ దయాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండ లంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు సంబంధించిన 72 షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు మంగళవారం మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి చేతుల మీదుగా మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 10 గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల లబ్ధిదారులు సకాలంలో వచ్చి తమ చెక్కులను తీసుకోవాలని కోరారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

క్రిష్ణా : ఎంపీపీ పూర్ణిమా వెంకటరెడ్డి పాటిల్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో యశోదమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం11 గంటలకు నిర్వహించే సర్వసభ్య సమావేశానికి సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండల ప్రజా ప్రతినిధులు,జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధి కారులు, అధికారులు పూర్తి నివేదికతో హాజరు కావాలని కోరారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

• తెలంగాణ ప్రగతిశీల జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచెడ్ కార్తీక్



ధరూర్ : గ్రామ పంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలని,గ్రామ పంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచెడ్ కార్తీక్ డిమాండ్ చేశారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్‌టీ యూ అనుబంధం అధ్వర్యంలో ఎంపీడీవోకి నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ వర్కర్లలో పని చేస్తున్న 60 వేల మంది కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ కారోబార్, బిల్ కలెక్టర్, స్వీపర్స్, వాటర్ మెన్, డ్రైవర్స్‌లా సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నవించిన గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు నెలలపాటు గ్రామ పంచాయతీ వర్కర్లు తమ విధులు విడిచిపెట్టి సమ్మె చేసినప్పటికీ గత ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కర్లకు ఎలాంటి న్యాయం చేయలేదని వాపోయారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే మేనిఫెస్టోలో గ్రామ పంచాయతీ వర్కర్లందర్నీ కూడా పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీలో నియమించిన మినిమం బేసిక్ వేతనాన్ని చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ. 15,600 జీతం చెల్లించాలని, బిల్ కలెక్టర్లు, కారోబార్లకు రూ.19,500లు, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22, 750 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్ ఏర్పాటు చేయాలని, ఆ గ్రాంటు ప్రకారమే వేతనాలు చెల్లించాలని అన్నారు. 2011 జనాభ ప్రాతిపదికన కాకుండా పెరుగుతున్న జనాలకు అనుగుణంగా వర్కర్ల సంఖ్యను పెంచాలన్నారు. నెలనెల వేతనాలు చెల్లించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కారాబర్ బిల్ కలెక్టర్కు స్పెషల్ స్టేటస్ పెంచాలని, వారికి గ్రామపంచాయతీ అసిస్టెంట్‌గా నామకరణం చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ రూ. 5 లక్షల బీమా అంది ంచాలని, ప్రమాద బీమా రూ. 10 లక్షలు, దహన సంస్కా రాలకు రూ.30 వేలు చెల్లించాలన్నారు. వయసు మీరి ఒదనే సాకుతో గ్రామపంచాయతీ కార్మికులు మారిస్తే ఆ కార్మికుని కుటుం బంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. వారికి బెనిఫిట్‌గా రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. ఏడాదికి మూడు జతల దుస్తులు , చెప్పులు , సబ్బు, నూ నెలు ఇవ్వాలని, వారికి అలవెన్స్ రూపంలో నగదు చెల్లిం చాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యూవిటీ చట్టాలను అమ లు చేయాలని, ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు. ప్రతి ఆదివారం పండగలు జాతీయ అంత ర్జాతీయ సెలవులు దినాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల అక్రమ తొలగింపు ఆపాలని, అక్కడక్కడ జరిగే అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రములు, రంగన్న , రంగమ్మ , లక్ష్మి, మహాదేవ , హరి, రామకృష్ణ , మహేశ్వరి, సుజాత, శ్రీదేవి, శంకరమ్మ పాల్గొన్నారు.

నిలువురాళ్లు విద్యా మాసపత్రిక విడుదల



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష , అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్ చేతుల మీదుగా జిల్లా విద్యాశాఖ విద్యా ప్రగతి స్ఫూర్తిదాయక కథనాల మాసపత్రిక నిలువురాళ్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలో కనబరచిన విద్యార్థుల సృజనాత్మకత, ఉత్తమ కార్యక్రమాల అంశాలను పేర్కొంటూ రూపొందుతున్న ఈ పత్రిక అభినందనీయమని, ఈ మాస పత్రికలో జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయులు స్పందించి తమ రచనలను, అమూల్యమైన సూచనలను అందజేస్తూ మాస పత్రికను ప్రతినెల విజయవంతం చేయాలని కోరారు. మాసపత్రిక రచనకు కృషి చేసిన డీఆర్పీ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా విద్యా శాఖ నుంచి నిలువురాళ్లు పేరుతో వెలువడుతున్న ఈ విద్యా ప్రగతి సంచిక జిల్లాలో ఉన్న ప్రతి పాఠశాలకు దాతల సహకారంతో ఉచితంగా అందించబడుతుందని, నెలకు కోస్గి మండల చంద్ర వంచ వాస్తవ్యులు రఘువర్ధన్ (ప్రజా ప్రతినిధులు) అందించారని పేర్కొన్నారు. ఆయన అందించిన ఉదాత్త సహాయానికి జిల్లా విద్యాశాఖ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలి పింది. ఈ సంచికలో పాఠశాల అభివృద్ధి, బాల బాలికల మానసిక వికాస అంశాలు, పాఠశాలలో జరుగుతున్న ముఖ్యమైన దినోత్సవాలు సులభతరమైనటువంటి బోధన వ్యూహాలు, ఉత్తమ ఫలితాల పాఠశాల వివరాలు, పిల్లల సృజనాత్మక అంశాలు, సూక్తులు క్విజ్ తదితర అంశాలను పొందుపరిచి ప్రతినెల ఈ మాసపత్రికను పాఠశా లలకు చేరవేస్తామని డీఈఓ అబ్దుల్ ఘనీ, సంపా దకులు ఏఎంఓవిద్యాసాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి, ఏఎంఓ విద్యాసాగర్, ఎస్ఓలు శ్రీనివాసులు, నాగార్జున రెడ్డి, సీఎంఓ రాజేందర్, సూపరింటెండెంట్ నరసింహారెడ్డి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు నర్సింహారెడ్డి, వై.జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, నర్సింలు, లక్ష్మారెడ్డి, బాలాజీ, శ్రీనివాసులు, జిల్లా రిసోర్స్ పర్సన్స్ భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ వీరుమల్లేష్ నరేందర్, రాఘవేంద్ర, శ్రీనివాస్ రాజు నాయక్, అపర్ణ లక్ష్మణ్, జానకిరామ్ పాల్గొన్నారు.

ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్



జోగుదాంబగద్వాల : జిల్లా పీజేపీ సముదాయంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాంను వివిధ రాజకీయ పార్టీల అధ్వర్యంలో ఓపన్ చేసి ఈవీఎంలకు (ఎఫ్ ఎల్ సి) ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ పారదర్శకంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బీ ఎం సంతోష్ అన్నారు. రానున్న పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుండి 12 వరకు ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ(ఎఫ్ ఎల్‌సీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించ డం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని ఈవీఎం గోడౌన్‌లో ఈవీఎంల మొదటి లెవెల్ చెకింగ్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోకసభ 2024 సాధారణ ఎన్నికల కొరకు భారత ఎన్నికల సంఘం, న్యూడిల్లి వారి సూచనలు మేరకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, హైదరాబాద్ వారు జారీ చేసిన ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుంచి 12 వరకు ఈసీఐఎల్ ఇంజినీర్ల 7 మంది బృందం ఆధ్వర్యంలో జిల్లాలోని బియులు, సియూ లు, వీవీప్యాట్ లకు జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో మొదటి స్థాయి తనిఖీ నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను పారద ర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాసులు, గద్వాల్ తహసిల్దారు వెంక టేశ్వర్లు, ఘట్టు తహసీల్దారు , సీ సెక్షన్ సుపరింటెండెంట్ నరేష్, ఎన్నికల విభాగం సిబంది పాల్గొన్నారు .

గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

• అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



నారాయణపేటటౌన్ : ప్రత్యేక అధికారుల పాలనలో నారాయణపేట జిల్లాలోని గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ సూచించారు. గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నేపథ్యంలో నూతన పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీల నిర్వహణ, విధి విధానాల వంటి అంశాలపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పించేందుకు సోమవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం క్రాస్ రోడ్ వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలన్నారు. గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినందున మళ్లీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారికి గ్రామంపై సంపూర్ణ బాధ్యత, హక్కులు ఉంటాయని, ప్రత్యేక అధికారులు నూతన పంచాయతీ రాజ్ చట్టంపై అవగాహన కల్పించుకొని, గ్రామ పంచాయతీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగాతీర్చిదిద్దే దిశగా కృషి చేయా లన్నారు. ఈ నెల 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రజలు, యువత, మహిళలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని సూచించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా గ్రామాలలో మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే వచ్చే నష్టాలపై అవగాహనకల్పించాలని పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చివరి రోజున గ్రామసభ నిర్వహించాలని, ఉత్తమ సేవలు అందించిన పారిశుధ్య కార్మికులకు సన్మానించాలని సూచించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాల యాలు,రోడ్లు శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని, గ్రామంలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలందరిని భాగస్వామి చేస్తూ అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందిం చాలన్నారు. గ్రా మాల్లో పచ్చదనం పెంపొందించేలా మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత కల్పించాలని, అందుబాటులో ఉన్న ఆర్థిక సంఘం నిధులను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో అవసరమైన పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో తాగునీటి కనెక్షన్లపై సర్వే నిర్వహించి, నల్లా కనెక్షన్ లేని ఇండ్లు గుర్తించాలన్నారు.తాగునీటి సరఫరాకు సంబంధించి ఆర్థిక సంఘం నిధులను వినియో గించుకునే అవకాశం ఉందని, అవసరమైన చోట నీటి లీకేజీ మరమ్మతుల పనులు, నీటి సరఫరా పను లు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామ ంలో అంతర్గత నీటి సరఫరా, నూతన నల్లా కనెక్షన్ పనుల ప్రతిపాదనలు తయారు చేసి జల్ జీవన్ మిషన్ ద్వారా నిధులు పొందాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులు ఎన్నికల కంటే ముందే గ్రౌండ్ అయ్యే విధంగ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పంచాయతీలో తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శి ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి గోపాల్ నాయక్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

• అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్



జోగులాంబ గద్వాల : ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివా సులు అన్నారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతల నుంచి ఆసరా పింఛన్లు 2 , భూ సమస్యలు, తదితర సమస్యలకు సంబంధించి 55, మొత్తం 57 దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. దరఖాస్తులను సాధ్యమై నంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదులను జిల్లా అధికారులు సంబంధిత మండలాల తహసీల్దార్లు పెండింగ్ ఉంచకుండా త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు.

సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి : ఎస్పీ



నారాయణపేటటౌన్ : సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా కేంద్రం లోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా బాధితుల నుంచి 4 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించ వలసిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదు దారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.

గట్టు ఎస్ఐగా రామకృష్ణ



గట్టు : గట్టు నూతన ఎస్ఐగా రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి నుంచి బదిలీపై వెళ్తున్న ఎస్ఐ నందికర్‌ను సోమవారం పోలీసు సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ మండ ల ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారు లకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కారంతో పాటు శాంతిభద్రతల పరిరక్షించడానికి కృషి చేస్తానని అన్నారు. ఇందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలపాలు నిర్వహించే వారిపైచట్టరీత్యా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు.

ధరూర్ ఎస్సైగా ఏ. విజయ్‌కుమార్



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని దరూర్ మండలంలోని రెవులపల్లి గ్రామంలో సోమ వారం ఎస్సైగా ఎ.విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చ రించారు. అదేవిధంగా గ్రామంలోని బెల్ట్ షాపులు, గంజాయి , సారా తదితర వాటిపై గ్రామాలలో సంచరిస్తున్నట్లు తెలిపారు.

ఎల్ఓసీ అందజేత

కోస్గి :గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదల్లో ఆర్థిక భరోసాను నింపేందుకే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులను పంపిణీ చేపడుతున్నామని కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన లింగప్ప కు వైద్య సహాయ నిమిత్తం లక్ష ఎల్ ఓసీ చెక్కును వారి కుటుంబ సభ్యులకు సోమవారం అంద జేశారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు భీమ్ రెడ్డి, యువజన అధ్యక్షులు టెంటు నరసింహ ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నారాయణపేట
మంగళవారం | ఫిబ్రవరి 6, 2024 | www.navatelangana.com

నేషనల్ హైవే మంజూరు చేయాలని వినతి



ధరూర్ : దేశ రాజధాని ఢిల్లీలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి , ఎంపీ రాములును కలిసి నేషనల్ హైవేస్ సెక్రటరీ అనురాగ్ జైన్‌కి గద్వాల మీదుగా నేషనల్ హైవేను మంజూరు చేయాలనీ వినతి పత్రం అందజేశారు. గద్వాల నియోజకవర్గం గుండా వెళ్లే రహ దారైనా యన్ రిచ్ 44 నుంచి యన్ యచ్ 167 ఎర్రవల్లి చౌరస్తా నుంచి రాయచూర్ వరకు వెళ్లే 70 కిలో మీటర్ల రహదారిని నాలుగు లైన్లతో మంజూరు చేయాలనీ, దీని ద్వారా గద్వాల జిల్లా కేంద్రంతో మూడు రాష్ట్రాలకు సులువుగా అనుసంధానం ఏర్పడుతుందని , అభివృద్ధికి తోడ్పాటు ఏర్పడుతుందని నేషనల్ హైవేస్ సెక్రటరీకి వినతిపత్రం అందజేశారు. దీనికి గాను సెక్రటరీ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్‌లక్ష్మణ్



తెలకపల్లి : ఈ నెల 16 న నిర్వహించే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ డైలీ వైస్ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాసు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య అధికారులకు సమ్మెకు సంబంధించిన వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు ఎస్ ఆర్ రెడ్డి



నారాయణపేటటౌన్ : కార్యకర్తలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు ఎస్ ఆర్ రెడ్డి అన్నారు. నారాయణపేట పట్టణ శివారులో సింగారం వద్ద గల బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాల యంలో సోమవారం నారాయణపేట నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ వీ. శ్రీనివాస్ గౌడ్, వివిధ నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు సి.లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం నర్సిరెడ్డి, అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు విఠల్ రావు ఆర్య హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు ఎస్ ఆర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క వర్గాన్ని విస్మరించలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి చేయడం గురించే ఆలోచించింది, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలేదన్నారు. హామీల అమలు కావాలంటే ఎంపీ సీట్లు గెలిపించాలని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నాడని, రెండు నెలలు గడిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలే తరిమికొడతారని అన్నారు. కాంగ్రెస్ దొంగ బుద్ది ప్రజలకు అర్థమైందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి, నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని అన్నారు. వివిధ మండల నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో గత పది సంవత్సరాల నుంచి పనిచేయుచున్నామని, స్థానిక మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి కార్యకర్తలను మరచి పోయారని కార్యకర్తలు ఎన్నికలలో నిరుత్సాహంతో పనిచేశారని, అందుకే ఎన్నికలలో ఓడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంక్షేమ పథకాలు చేసినాను ప్రజల్లో పలికి తీసుకొని వెళ్లలేదని కార్యకర్తలను విస్మరించినందుకే పార్టీ ఓటమి పాలు అయిందన్నారు. క్షేత్రస్థాయిలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ పూర్వ వైభవానికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు ప్రజలు కార్యకర్తలు, అభిమానులు, జెడ్పీటీసీలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న.. టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ



అలంపూర్ : జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను సోమవారం టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హెూలికేరి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల పరిధిలో నిర్మిస్తున్న ప్రసాద్ స్కీం పనులను పరిశీలించారు. అనంతరం ఆలయాలను దర్శించుకుని, ఆలయము నందు ఉన్న అన్నదాన సత్రమును పరిశీలించారు. వీరికి ఆలయము నందు పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు పురాతత్వ శాఖ నుంచి అనుమతులు ఇప్పించేందుకు కృషి చేయాలని కోరుతూ ఆలయ కార్యనిర్వాహణాధికారి పురెందర్ కుమార్, చైర్మన్ చిన్నకృష్ణయ్యలు వినతి పత్రం అందజేశారు. వీరితో పాటు ఆలయ ఉప ప్రధాన అర్చకులు, ఎక్స్ అఫిషియో సభ్యులు డీ. ఆనంద్ శర్మ, ధర్మకర్తలు వేంకటేశ్వర రెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, అడివప్ప, సి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ దర్శనములకు అంతరాయం..

జోగుళాంబ దేవి వార్షిక బ్రహ్మోత్సవములను ఈ నెల 10 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్సవముల నిర్వహణలో భాగంగా ఈ నెల 7వ తారీకున (బుధవారం) మధ్యాహ్నం 1 గంట నుండి జోగు లాంబ దేవి ఆలయ శుద్ధి, పవిత్రోత్సవ కార్యక్రమము నిర్వహించుటకుగాను జోగులాంబ ఆలయ దర్శనములు నిలిపివే యబడతాయని, ఇందుకు యాత్రికులు సహకరించాలని, ఆలయ దర్శన ములు తిరిగి సాయంత్రం 6 గంటల 30 నిమిషములకు పున: ప్రారంభమవుతాయని ఆలయ కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : ఎస్పీ



జోగులాంబ గద్వాల : పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై త్వరితగతిన విచారణ చేపట్టి చట్ట ప్రకారం పరిష్కరించాలని, అలాగే సివిల్ వివాదాలు పోలీస్ స్టేషన్ లలో పరిష్కరించబడవు అనే విషయాన్నీ ఫిర్యాదులకు తెలియజేయాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంకు వచ్చిన 10 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే విచారణ చేపట్టి చట్ట ప్రకారం పరిష్కరించాలని, సునిశితమైన అంశాలకు సంబంధించిన పిర్యాదుల విషయంలో కౌన్సిలింగ్ నిర్వహించాలని, సివిల్ వివాదాలకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులు అయినా కోర్టు ద్వారానే పరిష్కరించుకునేటట్లు ఫిర్యాదు దారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు సంబంధించి 05 పిర్యాదులు, వేధింపులకు సంభందించి రెండు, తదితర అంశాలకు సంబంధించి మూడు ఫిర్యాదులు అందాయని తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి



ఊట్కూర్ : గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి సూచించారు. సోమవారం మక్తల్ పరిధిలోని ఉప్పర్ పల్లి గ్రామంలో ఎస్సై ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు, యువకులకు సీసీ కెమెరాలు, సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎవరైనా దొంగతనాలు చేయడానికి భయపడతారని, అలాగే అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి గ్రామంలో ప్రధాన రహదారుల వెంట ఎంట్రీ ,ఎగ్జిట్ తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సైబర్ నేరగాళ్లు చూపే మోస పూరిత ఆశలకు గురికారాదని, సైబర్ నేరాగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరగాళ్లు లాటరీలు తగిలాయని, గిఫ్టలు వచ్చాయని, కస్టమర్ కేర్ నెంబర్‌పై ఆన్లైన్లో వెతక రాదని, ఇక త్వరలో 5జి సేవలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఈ సేవలు పొందటానికి లేదా త్రీజీ లేదా ఫోర్ జి సిమ్ ని 5 జీగా మార్చటానికి ఈ లింక్ క్లిక్ చేయాలని, ఈ యాప్ డౌన్లోడ్ చేసుకోండి, ఓటీపీ చెప్పండి అని మెసేజ్ గాని కాల్ గాని రావచ్చు అని, వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని , తోటి వారికి అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో అనుకోకుండా మోసపోతే వెంటనే 1930 కి లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ పోలీసులు యువకులు పాల్గొన్నారు.

చిన్నపోర్లకు స్వేచ సర్వెక్షన్ గ్రామీణ అవార్డ్

ఊట్కూర్ : మండలంలోని చిన్న పొర్ల గ్రామానికి స్వేచ సర్వేక్షన్ గ్రామీణ అవార్డు వచ్చినట్లు చిన్నపొర్ల మాజీ సర్పంచ్ మాలిపటేల్ రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామానికి అవార్డు రావడంతో గ్రామ నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



మాంటిస్సోరిలో ఘనంగా ఫేర్వల్ వేడుకలు



అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో సోమవారం 2023- 24 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 'అల్ వీదా' అనే పేరుతో వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీ. నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒకటి, రెండు తరగతులలో పాఠశాలలో చేరి పదవ తరగతి వరకు ఇక్కడే చదివిన విద్యార్థులకు మెమెంటోలు , కానుకలు అందించి సత్కరించారు. 2023-24 విద్యాసంవత్సరంలో బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్, అకాడమిక్ ఎక్సలెన్స్ విద్యార్థులకు శాలువాలు కప్పి బహుమతులను ప్రదానం చేశారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతిలో చక్కని ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా బహుమతులు ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పాటలు, నృత్యాలు, స్కిట్లను కళ్ళకు కట్టే విధంగా అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీ .నాగలక్ష్మి మాట్లాడుతూ బాల్య జీవితంలో ఎంతో మధురమైనదని అది తిరిగి రాదని గుర్తుగా నిలిచి ఉంటుందని, ఈ దశలో ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యాలను సాధించడానికి ప్రణాళికను వేసుకొని దాని కోసం అహర్నిశలు కష్టపడాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్ కె.ఎస్.వీ. రవి ప్రకాశ్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో క్రమశిక్షణయే ఒక ఉన్నత లక్ష్యాన్ని సాధించి పెడుతుందని, దానిని విస్మరించరాదని, రాబోయే పదో తరగతి పరీక్షలలో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఉన్నత పాఠశాలకు మైక్ వితరణ

పెద్దకొత్తపల్లి : స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో క్లాస్మేట్ క్లబ్ , ఆవోపా ఆధ్వర్యంలో పాఠశాలకు పోర్టబుల్ మైకు ను వితరణ చేయడం జరిగిందని పాఠశాలప్రధానోపాధ్యాయులు మదిలేటి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా పాఠశాలకు ఏ చిన్న సహాయం చేసిన అది గొప్పగా ఉంటుందని, క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్ కు ఆవోప అధ్యక్షులు ఎల్ కోదండరాముకు ప్రధాన కార్యదర్శి జి శ్రీకాంత్ కు ఆర్థిక కార్యదర్శి కే ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మేరీ ,సునీల ,వీ. ప్రమీల, సరళాదేవి ,శారద, నందీశ్వర్ ,సాయి శంకర్ ,దేవయ్య , వెంకట, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం సాధించిన సురేష్‌కు సన్మానం



వెల్దండ : మండల కేంద్రానికి చెందిన సింగరాజు సురేష్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్టాఫ్ నర్సు ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. ఉద్యోగ సాధించిన సురేష్‌ను వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ అధ్వర్యంలో సోమవారం శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగంలో బాధ్యతాయుతంగా పనిచేసి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ అమీద్, , రేవెల్లిరాజు, కిష్టాలు ,క శ్రీనివాస్ ,మారేపల్లి శ్రీను , అల్లాజి, మహేష్, మారేపల్లి లోకేష్, గంగపోవు అంజి, కిషన్,సమద్, పుట్ట శివ, భారత్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు యువకుల ఐక్యతను పెంపొందిస్తాయి : ఎస్ఐ



ఊరుకొండ : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని.. క్రీడలతో యువతలో ఐక్యత పెంపొందించడంతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉండడానికి దోహదపడతాయని ఊరుకొండ ఎస్సై డీ లెనిన్, నర్సంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వాగుల్దాస్ నిరంజన్ గౌడ్‌లు అన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములు సహజం అని అన్నారు. సోమవారం ఊరుకొండ మండ లంలోని నర్సం పల్లి నూతన గ్రామపం చాయతీలో పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మొట్టమొదటిసారిగా నిర్వహించిన నర్సంపల్లి ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్స్ అట్టహాసంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన నాలుగు టీంలు ఛాంపీయన్ రైజర్స్, రాయల్ బ్లేజర్స్, సూపర్ కింగ్స్, లెవెన్ కింగ్స్ జట్లు టోర్నమెంట్ లో తలపడగా ప్రథమ స్థానంలో ఛాంపీయన్ రైజర్స్, ద్వితీయ స్థానంలో రాయల్ బ్లేజర్స్ జట్లు నిలిచాయి. విజేతలకు ప్రథమ బహుమతి సీల్డ్ తో పాటు రూ.10,116 నగదును, ద్వితీయ బహుమతి సీల్డ్ తో పాటు రూ.5116 నగదును ఎస్సై , మాజీ సర్పంచ్ నిరంజన్ గౌడ్, గ్రామ పెద్దలు అందజేశారు.

కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



ఉప్పునుంతల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సాయంగా అందిస్తున్న కళ్యాణ లక్ష్మి చెక్కులను ఉప్పునుంతల మండలంలోని వివిధ గ్రామాల పేదింటి ఆడపిల్లలకు డా.బీ.అర్ అంబేద్కర్ ప్రజా భవన్ (క్యాంప్ ఆఫీస్) అచ్చంపేట భవనంలో సోమవారం ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, జెడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి, తహసీల్దార్ తబితా రాణి, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్, పెద్దాపూర్, కొరటికల్, రాయిచెడు గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ రవికి సన్మానం



వెల్దండ : మండలంలోని చెదిరవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో వెల్దండ నూతన ఎస్సై రవిని సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సైకి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

విద్యార్థులు మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలి

కందనూలు : విద్యార్థులు మానసిక ఒత్తిడినీ తగ్గించుకోవాలని ఎన్.సీ.డీ ప్రోగ్రామ్ జిల్లా అధికారి డా.కృష్ణ మోహన్ అన్నారు. సోమవానం జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటర్ చదువుతున్న ప్రభుత్వ బాలికల ఇంటర్ కలశాల ప్రాంగణం లో మానసిక ఒత్తిడి తగ్గించుకోవడం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా ఎన్.సీ.డీ ప్రోగ్రా మ్ అధికారి డా.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఇంటర్ చదువుతున్న విద్యార్థులు పరీక్షలు ఉన్నందున మా నసిక ఒత్తిడినీ తగ్గించుకోవడం పై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. వైష్ణవి కలశాల విద్యార్థినులకు మానసిక ఒత్తిడి తగ్గించుకోవడం కోసం తీసుకో వలసిన జాగ్రత్తలు, పరీక్షల సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ పర్యవేక్షణాధికారి విజయ్, ప్రవీణ్, కేశవులు, కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల తనిఖీ

క్రిష్ణా : మండలంలోని అయినాపూర్, చేగుంట గ్రామాల ప్రాథమికోన్నత పాఠశాలలను సోమవారం క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు సీ. నాగరాజ్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల విద్యాభ్యాసల ప్రగతిపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పోషకాలు కలిగిన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్రమం తప్పకుండా ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరుకావాలని సూచించారు. ఈ సందర్భంగా సీఆర్పీ ఆమిన్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగభూషణ్, తాయప్ప తదితరులు ఉన్నారు.

బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు

ఊరుకొండ : ఊరుకొండ మండలంలోని ఊరుకొండ పేట పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఎమ్మెల్సీ కోదండరాం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభయుడి బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి పంచ సూక్తములతో ప్రత్యేక పూజలు తెల్లవారితే మంగళవారం రథోత్సవం (తేరు) ఉంటుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి సత్య చంద్రారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు మనోహర్ రెడ్డి తెలిపారు. రథోత్సవం కార్యక్రమానికి శాసన సభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రథోత్సవాన్ని ప్రారంభిస్తారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయసిబ్బంది, అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



వడ్డెర సంఘం మండల అధ్యక్షునిగా పసుపుల రాజు

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రాల్లో వడ్డెర కుల బంధువుల సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. సమావేశానికి వివిధ గ్రామాల వడ్డెర కుల బంధువులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథులు జరుపటి కురుమూర్తి. ఓట్స్ వెంకటస్వామి. ఇరగదిండ్ల కురుమయ్యల సమక్షంలో మండల వడ్డెర సంఘం కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు జరపట్టి డాక్టర్ కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డెర మండల అధ్యక్షులు పస్పులనరసింహ, మండల ఉపాధ్యక్షులుగా ఈరగడిండ్లమల్లేష్, దండుగులమద్దిలేటి, మండల ప్రధాన కార్యదర్శిగా జరుపటిరాజు, మండల కోశాధికారిగా పల్లపు మల్లేష్ మండల కార్యదర్శి పిట్లా. చందు, సహాయ కార్యదర్శిగా దరంగుల. నరేష్ ,సంపంగి. కృష్ణయ్య ,గౌరవాధ్యక్షులు పస్పుల.పెద్ద కుర్మయ్య , సలహాదారులుగా ఆలకుంట తిరుపతయ్య, బోదాస్ నిరంజన్. ఓర్సు చిన్న సుల్తాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.